## విలేకరులు కావలెను

సూర్య జాతీయ దినపత్రికలో భద్రాద్రికొత్తగూడెం జిల్లాలో
కొత్తగూడెం ఆర్‌సి, పాల్వంచ రూరల్, చంద్రుగొండ,
టేకులపల్లి, భద్రాచలం టౌన్, దుమ్ముగూడెం,
పినపాక, కరకగూడెం మండలాలలో పనిచేయుటకు

## విలేకరులు కావలెను

అనుభవము కలిగిన వారికి ప్రాధాన్యత ఇవ్వబడును.

సంప్రదించాల్సిన నెంబర్ : 9704743255



నవ దినపత్రిక సూర్య
www.suryaa.com
బుధవారం 06, డిసెంబర్ 2023
ఖమ్మం
భద్రాద్రి కొత్తగూడెం




# మిచౌంగ్ దాటికి రైతన్న విలవిల..

-ఉదయం నుండి ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షం..
-అకాల వర్షానికి తడిచిన వరి, పత్తి పంటలు
-పంటలను కాపాడుకునేందుకు అన్నదాతల అవస్థలు
-విపరీతంగా పెరిగిన చలితో వణికిపోతున్న మండల వాసులు







చుంచుపల్లి, సూర్య,(మేజర్ న్యూస్).
మిచౌంగ్ తుఫాన్ రైతన్నలను నిండా ముంచింది. ఉపరితల ఆవర్తనం మూలంగా ఏర్పడిన ఈ తుఫాన్ కారణంగా అనుకోకుండా ఏకధాటిగా కురుస్తున్న వర్షం మూలంగా చుంచుపల్లి మండలంలోని రైతులు నానా అవస్థలు పడుతున్నారు. చుంచుపల్లి మండలంలోని పెనగడప, రుద్రంపూర్, అంబేద్కర్ నగర్ తదితర గ్రామాల్లో వరి, పత్తి, మిర్చి పంట సాగు చేసిన రైతులు తీవ్ర నష్టానికి గురయ్యారు.

2 లో..

## రేవంత్ రెడ్డి కి శుభాకాంక్షలు తెలిపిన నాగా సీతారాములు



2 లో..

## తుఫాన్ కారణంగా ప్రభుత్వ యంత్రాంగం
# అప్రమత్తంగా ఉండాలి

- ప్రజలకు ఇబ్బందులు రాకుండా చర్యలు చేపట్టాలి
- పశువులను మేతరకు వదలకుండా సురక్షిత ప్రాంతాల్లో ఉంచాలి
- జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అల



2 లో..

# తుఫాన్ కారణంగా ప్రభుత్వ యంత్రాంగా అప్రమత్తంగా ఉండాలి



భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో, సూర్య (మేజర్‌న్యూస్) - మిచౌంగ్ తుఫాను ప్రభావం వల్ల రానున్న రెండు రోజులు జిల్లాకు భారీ వర్ష సూచన ఉన్న నేపథ్యంలో నేడు ప్రభుత్వ యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అల అధికారులను ఆదేశించారు. తుఫాను ప్రభావంతో చేపట్టాల్సిన రక్షణ చర్యలపై మంగళవారం ఉదయం అన్ని శాఖల జిల్లా అధికారులతో టెలి కాన్ఫరెన్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తుఫాను ప్రభావంతో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా తగు చర్యలు చేపట్టాలని చెప్పారు. గ్రామస్థాయి నుండి జిల్లాస్థాయి వరకు అన్ని శాఖల అధికారులు అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. విపత్తు దృష్ట్యా సిబ్బందికి అన్ని రకాల సెలవులు రద్దు చేస్తున్నట్లు ప్రకటించారు. సెలవుల్లో వెళ్లిన సిబ్బంది తక్షణమే విధులకు హాజరు కావాలని చెప్పారు. ముంపుకు గురయ్యే లోతట్టు ప్రాంతాల ప్రజలను అప్రమత్తం చేయాలని చెప్పారు. పశు వులను మేతకు వదలకుండా సురక్షిత ప్రాంతాల్లో ఉంచాలని చెప్పారు. నిరంతరాయ వర్షాలతో వాగులు వంకలు, చెరువులు పొంగిపొర్లే అవకాశం ఉన్నందున అలాంటి ప్రాంతాల్లో రాకపోకలు నియంత్రణకు బారికేడింగ్ ఏర్పాటు చేయాలని చెప్పారు. చెరువులను పరిశీలించి తెగే అవకాశం ఉన్నచోట కట్ట సంరక్షణకు చర్యలు చేపట్టాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. ఇసుక బస్తాలను అందుబాటులో ఉంచాలని చెప్పారు. గ్రామాలు, మున్సిపాల్టీలలో శిథిలావస్థలో ఉన్న ఇళ్లలో నివాసం ఉంటున్న ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించాలని చెప్పారు. వంగిన, విరిగిన చెట్లు, విద్యుత్ స్థంబాలను పరిశీలించి తగు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. జిల్లాలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ విద్యా సంస్థలకు, అంగన్వాడి కేంద్రాలకు మంగళ, బుధవారాలు రెండు రోజులు సెలవు ప్రకటించినట్లు చెప్పారు. సంక్షేమ శాఖల వసతి గృహాల్లో ఉండే విద్యార్థులను హాస్టల్ విడిచి బయటకు వెళ్లకుండా నియంత్రణ పాటించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అత్యవసర సేవలకు జిల్లా కలెక్టర్ కార్యాలయంలో 08744 241950, కొత్తగూడెం 9392919750, భద్రాచలం ఆర్డీఓ కార్యాలయం 08743-232444లో ఏర్పాటు చేసిన కాల్ సెంటర్లుకు ఫోన్ చేయాలని ప్రజలకు సూచించారు. అత్యవసర మందులు అందుబాటులో ఉంచాలని వైద్యాధికారులను ఆదేశించారు. వ్యాధులు ప్రబలే ప్రాంతాల్లో వైద్య క్యాంపులు నిర్వహించి కట్టడికి చర్యలు చేపట్టాలని చెప్పారు. గ్రామాలు, పట్టణాల్లో మురుగునీటి నిల్వలు లేకుండా సాఫిగా వెళ్లేందుకు మురుగుకాల్వలు పరిశుభ్రం చేయాలని చెప్పారు. నీళ్లు నిల్వ ప్రాంతాల్లో తగు చర్యలు చేపట్టి నీటి నిల్వలు లేకుండా చూడాలని, బ్లీచింగ్ పౌడర్ చల్లాలని చెప్పారు. అత్యవసరమైతే తప్ప ప్రజలు ఇంటి నుండి బయటకు రావొద్దని, ప్రయాణాలను కూడా వాయిదా వేసుకోవాలని ఆమె సూచించారు. మత్స్యకారులు గోదావరిలోను, కాల్వలు, చెరువుల్లోను చేపల వేటకు వెళ్ళొద్దని సూచించారు. తుఫాను ప్రభావం తగ్గే వరకు ప్రజలు చాలా అప్రమత్తంగా ఉండాలని, ప్రభుత్వ యంత్రాంగం సలహాలు, సూచనలు పాటించాలని చెప్పారు. కోతల కాలం కాబట్టి విక్రయాలకు వచ్చే ధాన్యం వర్షాలకు తడవకుండా టార్పాలిన్లు సరఫరా చేయాలని చెప్పారు. కొనుగోలు చేసిన దాన్యం తడవకుండా సమీపంలోని గోదాముల్లో బద్రపరచాలని చెప్పారు. ముంపు తగ్గే వరకు వరికోతలు కోయొద్దని రైతులకు సూచించారు. గ్రామ, మండలస్థాయిలో వ్యవసాయ అధికారులకు రైతులకు అవగాహన కల్పించాలని చెప్పారు. ఈ టెలికాన్ఫరెన్సులో అదనపు కలెక్టర్లు రాంబాబు, మధుసూదన్ రాజు, డిపిఓ రమాకాంత్, సిఈఓ విద్యాలత, డిఈఓ వెంకటేశ్వరాచారి, జిల్లా వైద్యాధికారి డాక్టర్ శిరీష, మహిళా శిశు సంక్షేమ అధికారి విజేత, ఇరిగేషన్ అధికారులు వెంకటేశ్వరరెడ్డి, అర్జున్, డిఆర్డీ రవీంద్రనాథ్, ఆర్డీఓలు శిరీష, మంగిలాల్, మున్సిపల్ కమిషనర్లు, అన్ని మండలాల తహసిల్దార్లు, యంపిడిఓలు తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల కోడ్ ముగిసనందున పరిపాలనలో వేగం పెంచాలి

**- పెండింగ్ ఫైళ్ళ పరిష్కారానికి తక్షణ చర్యలు చేపట్టాలి**

**- జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అల**





భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో, సూర్య (మేజర్‌న్యూస్) - జిల్లాలో ఎన్నికల కోడ్ ముగిసినందున పరిపాలనలో వేగం పెంచాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అల తెలిపారు. మంగళవారం కలెక్టర్ ఛాంబర్లో అదనపు కలెక్టర్, డిఆర్ఓ, కలెక్టరేట్ విభాగాల పర్యవేక్షకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పెండింగ్ ఫైళ్ళు పరిష్కారానికి తక్షణ చర్యలు చేపట్టాలని చెప్పారు. ఫైళ్లు జాప్యానికి అవకాశం లేకుండా ఎప్పటి కప్పుడు పరిష్కరించడానికి చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ ఆఫీస్ తిరిగి ప్రారంభించాలని, ఈ ఆఫీసు అమలు ద్వారా ఫైళ్లు ఉత్తర, ప్రత్యుత్తరాలు చేపట్టాలని చెప్పారు. ఈ ఆఫీస్ ద్వారా ఫైళ్లు నిర్వహణ చేపట్టడం వల్ల కాగిత రహిత పరిపాలనతో పాటు ఫైళ్లు బద్రంగా ఉంటాయని, తద్వారా ఫైళ్లు సత్వర పరిష్కారానికి దోహదపడతాయని చెప్పారు. అన్ని శాఖల వారిగా నిర్వహించాల్సిన కమిటిల సమావేశాలు క్రమం తప్పక నిర్వహించుటకు షెడ్యూలు తయారు చేయాలని చెప్పారు. కోర్టు కేసులకు సంబంధించి తక్షణమే స్పందించి కౌంటర్ దాఖలు చేయు విధంగా చర్యలు తీసుకోవాలని, పెండింగ్ ఉంచొద్దని చెప్పారు. సర్వీసుకు సంబంధించిన అంశాలపై తక్షణమే చర్యలు చేపట్టాలని చెప్పారు. ప్రజల నుండి వచ్చే ఫిర్యాదులు పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని చెప్పారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ డాక్టర్ రాంబాబు, డిఆర్ఓ రవీంద్రనాథ్, ఏఓ గన్యా, అన్ని విభాగాల పర్యవేక్షకులు తదితరులు పాల్గొన్నారు.

## మిచౌంగ్ దాటికి రైతన్న విలవిల..

పంట కాలంలో వర్షాలు కురవక నానా ఇబ్బందులు పడిన రైతులు తీరా పంట చేతికి వచ్చే సరికి భారీ వర్షాల కారణంగా నీటి పాలయ్యాయని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వర్షాల నుండి పంటను కాపాడుకునేందుకు రైతులు పట్టాలు కప్పుకుని.. రకరకాల ప్రయత్నాలు చేస్తున్నారు. రాగల రెండు రోజులు భారీ వర్ష సూచన ఉన్న దృష్ట్యా ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ఇప్పటికే ఉన్నత అధికారులు రెడ్ అలర్ట్‌ను ప్రకటించిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో రైతన్నలు మరింత ఆందోళనకు గురవుతున్నారు. నష్టపోయిన పంటకు ప్రభుత్వం ఆదుకోవాలని రైతులు వేడుకుంటున్నారు. భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని, తుఫాన్ దృష్ట్యా వాగులు వద్దకు వెళ్ళరాదని, శిథిలావస్థలో ఉన్న భవనాల ప్రాంతంలో ఉన్న ప్రజల అప్రమత్తంగా ఉండాలని, అత్యవసరమైతే ప్రభుత్వం ఏర్పాటు చేసిన కంట్రోల్ రూం నెంబర్‌కు సంప్రదించాలని అధికారులు కోరుతున్నారు. అంతేకాదు మిచౌంగ్ తుఫాను ప్రభావంతో ఒక్కసారిగా చలి తీవ్రత పెరగడంతో మండల వాసులు చలితో వణికిపోతున్నారు.

## రేవంత్ రెడ్డి కి శుభాకాంక్షలు తెలిపిన నాగా సీతారాములు



కొత్తగూడెం,సూర్య(మేజర్ న్యూస్) – తెలంగాణ టీపీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డిని మంగళవారం టీపీసీసీ సభ్యులు నాగా సీతారాములు హైదరాబాదులోని ఎల్లా హెూటల్ లో కలిసి శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణ ప్రజల బాగు కోసం కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి తెచ్చేందుకు టిపిసిసి చీఫ్ గా రేవంత్ రెడ్డి తీవ్రంగా కష్టపడి, పార్టీలోని ముఖ్యులను కలుపుకొని పార్టీని గెలుపు దిశగా పయనింపజేయడంలో సక్సెస్ అయ్యారని ఆయన అన్నారు. కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు, సిపిఐ జాతీయ కార్యదర్శి నారాయణ, జాతీయ సభ్యులు చాడా వెంకట రెడ్డి, పల్లా వెంకట రెడ్డి లతో కలిసి ఆయన రేవంత్ రెడ్డికి పుష్ప గుచ్ఛం ఇచ్చి శుభాకాంక్షలు తెలిపారు.

# ప్రజల గొంతు గా నిలుస్తాం




**-ధైర్యంగా ప్రతిపక్షం వైపు నిలుచుంటాం**
**– బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్**

కొత్తగూడెంయజౌన్,సూర్య(మేజర్ న్యూస్)– ఉమ్మడి రాష్ట్రంలో కాంగ్రెస్ పాలన ఎంత దౌర్భాగ్యంగా ఉంటుందో తాను ప్రత్యక్షంగా చూశానని,ప్రత్యేక తెలంగాణ రాష్ట్రంలో తొలిసారిగా అధికారం చేపట్టనున్న కాంగ్రెస్ ప్రభుత్వం పనితీరును కూడా క్షుణ్ణంగా పరిశీలిస్తామని బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్ అన్నారు.బీఎస్పీ కార్యాలయంలో మంగళవారం ఏర్పాటు చేసిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు.కాంగ్రెస్ పార్టీతో పొత్తులో భాగంగా విజయం సాధించిన సిపిఐ అభ్యర్థి,కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేనికి సాంబశివరావుకు శు భాకాంక్షలు తెలిపారు.కొత్తగూడెం నియోజకవర్గం లో ఏ సమస్య ఉన్నా సరే ప్రజల పక్షాన పోరాటం చేసేందుకు తాను సిద్ధంగా ఉన్నానని అన్నారు.బీఆర్ఎస్ పాలనలో కొత్తగూడెం నియోజకవర్గం అభివృద్ధి చెందలేదని ఆవేదన వ్యక్తం చేశారు.తుఫాను సమయంలో ప్రజలకు అండదండలుగా నిలవాల్సిన పాలకపక్షం కుర్చీ కోసం తగులాడుకోవడం విడ్డూరంగా ఉందని ఆక్షేపించారు.కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను కచ్చితంగా అమలు చేసి తీరాలని డిమాండ్ చేశారు.అదేవిధంగా కొత్తగూడెంలోని ప్రధాన సమస్యలను సైతం పరిష్కరిస్తానని ఎన్నికల సమయంలో కూనంనేని సాంబశివరావు హామీ ఇచ్చారని గుర్తు చేశారు.వాటి అమలు విషయంలో పాలక పక్షం ఏ మాత్రం తాత్సారం చేసిన ఉపేక్షించేది లేదని స్పష్టం చేశారు.బీఎస్పి పార్టీని, ఏనుగు గుర్తును ప్రజలు విశ్వసించడం మొదలు పెట్టారని అన్నారు.భవిష్యత్తులో స్థానిక సంస్థల ఎన్నికల్లో సైతం బీఎస్పీ పార్టీ అభ్యర్థులు పోటీలో ఉంటారని హామీ ఇచ్చారు.సంస్థాగతంగా పార్టీని బలోపేతం చేసుకుంటూ భవిష్యత్తులో మరింత ముందుకు పోతామని కార్యకర్తలకు భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో జిల్లా సలహాదారు గంధం మల్లికార్జున్ రావు,సాయి,అసెంబ్లీ అధ్యక్షుడు నాగుల రవికుమార్,జిల్లా సహాయ కార్యదర్శి చేనిగరపూ నిరంజన్ కుమార్,జెంగం జేశ్వంత్, తదితరులు పాల్గొన్నారు.

## భద్రాద్రి లో మరో అద్భుత అవకాశం




భద్రాచలం సూర్య (మేజర్ న్యూస్)– శ్రీనృసింహ సేవావాహిని ఆధ్వర్యంలో అద్భుతమైన గోశాలను నిర్మించారు.గోవుని గోవిందున్ని ఒకే దగ్గర దర్శించి తరించే భాగ్యాన్ని భక్తులకు కలగాలనే ఉద్దేశంతో సంస్థ వ్యవస్థాపకులు డా. కృష్ణ చైతన్య స్వామి ప్రత్యక్ష పర్యవేక్షణలో శ్రీనృసింహ భక్త శ్రీనృసింహ భక్త కుటుంబం ఆధ్వర్యంలో గోవు, గోవింద కల్పవృక్ష నారసింహ సాలగ్రామ ఆశ్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సంస్థ వ్యవస్థాపకులు డా. కృష్ణ చైతన్య స్వామి మాట్లాడుతూ రోజురోజుకి గోవుకు ఆదరణ తగ్గుతున్నదని, గోమాత ప్రాముఖ్యతను లోకానికి చాటి చెప్పడానికే ఈ సుందరమైన గోశాల నిర్మాణం చేయడానికి పూనుకున్నామని, సకల దేవతా రూపమైన గోమాతను గోవిందున్ని ఏక కాలంలో దర్శిస్తే ఎంతో పుణ్యం కలుగుతుందని అన్నారు.అంతేకాకుండా పూర్వీకుల నుండి తమ వారసత్వంగా పూజలు అందుకుంటూవస్తున్న 750 సంవత్సరాల క్రితం నాటి కల్ప వృక్ష నరసింహ సాల గ్రామ మూర్తిని కూడా భక్తులు దర్శించే భాగ్యాన్ని అందరికీ కల్పిస్తున్నామన్నారు భక్తుల సౌకర్యం కొరకు గోవుని గోవిందుని ఒక దగ్గరే చేర్చి ప్రతి ఒకరికి దర్శన భాగ్యం కలిగించాలని భద్రగిరిలో గోవు గోవిందా కల్పవృక్ష నరసింహశాల గ్రామ ఆశ్రమాన్ని నిర్మించామని తెలిపారు డిసెంబర్ 6 వ తారీకు బుధవారం నుండి డిసెంబర్ 10వ తారీకు ఆదివారం వరకు ప్రతిరోజు విశేష పూజారి కార్యక్రమాలు నిర్వహించుచున్నామని ఆయన తెలిపారు ప్రతిరోజు శ్రీ లక్ష్మీనరసింహ హెూమం సుదర్శన హెూమం తో పాటు శ్రీ మహాలక్ష్మీ అమ్మ వారి సంపూర్ణ అనుగ్రహం భక్తులందరికీ కలగాలని మహాలక్ష్మి యాగాన్ని నిర్వహించుచున్నామని అన్నారు. అంతేకాకుండా ప్రతిరోజు దర్శనం కొరకు వచ్చే యాత్రికులకు అన్న ప్రసాద వితరణ కార్యక్రమం కూడా ఉన్నదని కావున భక్తులందరూ స్వామివారి దర్శించి తరించాలని ఆయన కోరారు.

# ఆగని మీ చౌంగ్ తు తుఫాన్

**-పంటల పై తీవ్ర ప్రభావం పడుతుంది నష్టం తప్పదు అంటున్న రైతాంగం.**
**-మీ చౌంగ్ తుఫాను ప్రభావంతో ఆందోళన పడుతున్న రైతులు**





భద్రాచలం సూర్య( మేజర్ న్యూస్):ు బంగాళాఖాతంలో ఏర్పడిన మీ చౌంగ్ తుఫాన్ ప్రభావం తెలంగాణలో పలు జిల్లాలో బీభత్సం సృష్టిస్తుంది ఈ ఎఫెక్ట్ తెలంగాణ రాష్ట్రంలో సోమవారం నుండే వర్షాలు మొదలయ్యాయి. పలు జిల్లాలోతో పాటు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచలం ఏజెన్సీ ప్రాంతంలో ఉరుములు మెరుపులు, ఈదురు గాలులతో కూడిన వానలు కురుస్తున్నాయి. మంగళవారం, బుధవారాలలో మోస్తారు నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం ప్రకటి%శీ%చింది. ఉమ్మడి ఖమ్మం జిల్లా, ములుగు , జిల్లాలో మంగళవారం నుంచి ఎడతెరిపి లేకుండా అతి నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్న నేపథ్యంలో మూడు జిల్లాల లో రెడ్ అలర్ట్ జారీ చేయడం జరిగింది. సుమారు 90 నుండి 110 కిలోమీటర్ల వేగంతో ఈదురు గాలులు వీస్తు గ్యాప్ లేకుండా వర్షం పడడంతో ఆరుగాలం కష్టపడి పంటలు వేసుకున్న రైతాంగం పంటలపై ప్రభావము సోపుతుంది వేసుకున్న పంటలకు నష్టం తప్పదని నాశనం అవుతాయని రైతులు ఆందోళనకు గురవుతున్నారు. అది ఉత్తర దశగా ముందుకు కదులుతూ దక్షిణ కోస్తా తీరాన్ని ఆనుకుని కొనసాగుతుంది. అయినప్పటికీ పలు జిల్లాలలు, ప్రాంతాలలో గంటకు 92ు 110 కిలోమీటర్ల వేగంతో ఈదురు గాలులు ఇస్తున్నాయి. తెలంగాణలో తుఫాన్ ప్రభావంతో పలు జిల్లాలోతో పాటు భద్రాది కొత్తగూడెం జిల్లాలో కూడ సోమవారం రాత్రి నుండి ఎడతెరిపి లేకుండ ఒకే రీతిగా వర్షం పడటంతో భద్రాచలం ప్రాంత ప్రజలు తమ పనులకు సైతం వెళ్లకుండా రోడ్లపైకి రాకుండ ఎవరి ఇంటిలో వారే ఉండిపోయారు. తుఫాను నేపథ్యంలో ప్రభుత్వ ,ప్రైవేటు కళాశాలలకు విద్యాశాఖ అధికారులు సెలవు ప్రకటించారు..అలాగే అంగన్వాడి కేంద్రాలకు మంగళవారం బుధవారం రెండు రోజులు సెలవులు ప్రకటించారు. సంక్షేమ శాఖ హాస్టల్లో చదువుకునే విద్యార్థిని, విద్యార్థులు బయటికి వెళ్లకుండ నియంత్రించాలని సూచించారు. దీనిలోభాగంగా మరోపక్క రైతన్నలు వేసిన పంటలు ఈ వర్షాలతో కుదేలవుతాయని, ఏం చేయాలో దిక్కుతోచని స్థితిలో రైతులు బాధపడుతున్నారు. ఈ క్రమంలో నష్టం వచ్చిన పంటలకు నష్టపరిహారము చెల్లించి ప్రభుత్వం ఆదుకోవాలని అధికారులు తక్షణమే మాకు న్యాయం చేసేలాగా చర్యలు చేపట్టాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు.పలు ప్రాంతాలలో వరి ధాన్య రైతులకు కలెక్టర్ ఆదేశాల మేరకు పలుచోట్ల వరి ధాన్యాన్ని వర్షానికి తడవకుండా టార్ బాల్స్ అందజేయాలని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తెలియజేశారు. ఈ నేపథ్యంలో అధికార యంత్రాంగాన్ని భద్రాచలం ఆర్డీవో మంగీలాలు అప్రమత్తం చేశారు.ఈ క్రమంలో అత్యవసర పరిస్థితులలో ఈ టోల్ ఫ్రీ నెంబర్ కు.08743ు 232444 సమాచారం అందించాలని ఆయనతెలిపారు.

## ప్రజలు అప్రమత్తంగా ఉండాలి ఉండాలి

**-భద్రాచలం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు...**

భద్రాచలం సూర్య (మేజర్ న్యూస్) -మిచౌంగ్ తుఫాన్ ప్రభావ%శీ% రానున్న 48 గంటల వరకు ఉంటుందని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని భద్రాచలం నియోజకవర్గం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు అన్నారు. నైరుతి బంగాళాఖాతంలో ఏర్పడిన మిచౌంగ్ తుఫాను ప్రభావం తెలంగాణలో కూడ ఉరుములు, మెరుపులు చల్లనివీధురుగాలుల తో ఎడతెరపిలేని వర్షాలు కురుస్తున్నాయి , కనుక ప్రజలు బయటికి వెళ్లకుండా ఎవరి ఇంటిలో వారే ఉండాలని రెండు రోజుల వరకు జాగ్రత్తలు పాటించాలని తెలిపారు. భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం కూడా వెల్లడించిందని వాతావరణ పరిస్థితుల్లో తూచా తప్పకుండా పాటించాలని కోరారు. రైతులు వరి కోత చేపట్టడం వంటి వ్యవసాయ పనులను తాత్కాలికంగా వాయిదా వేసుకోవటం మంచిదని అలాగే వరి కోత చేపట్టిన రైతులు ధాన్యాన్ని ముందు జాగ్రత్తగా సురక్షిత ప్రదేశానికి తరలించి, కళ్లాలలో ఉన్న వడ్లను టార్పాలిన్ కవర్ తో జాగ్రత్తగా తడవకుండా కప్పుకోవాలని అలాగే కరెంటు స్తంభాలను ముట్టుకోవద్దని తగు జాగ్రత్తలు సూచనలు నియోజకవర్గ ప్రజలకు అందించారు.



## మీచౌంగు తుఫాన్ పట్ల ప్రజలు అప్రమత్తం గా ఉండాలి..

**-యంఎల్ఏ జారే ఆదినారాయణ**



దమ్మపేట, సూర్య (మేజర్ న్యూస్) – అకాలంగా ఏర్పడిన మి చౌంగు తుఫాన్ పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అశ్వరావుపేట నియోజకవర్గ శాసనసభ్యులు జారే ఆదినారాయణ మంగళవారం ఒక ప్రకటనలో ప్రజలను కోరారు. ఈ క్రమంలోనే వరదలు ఉధృతంగా ప్రవహిస్తున్న ప్రాంతాలకు ప్రజలు వెళ్లవద్దని రానున్న 24 గంటలలో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉండటం చేత అత్యవసరం అయితేనే కానీ ప్రజలు బయటకు వెళ్ళవద్దని ఆయన తెలిపారు వాగులలో, రోడ్ల పై బ్రిడ్జి ల పై నీరు వెళుతుండగా నీటి ప్రవాహాన్ని దాటే ప్రయత్నం చేయొద్దని యం ఎల్ ఏ జారే తెలిపారు. యువకులు, వాగులవైపు, చెరువుల వద్దకు సేల్ ఫోన్ సెల్ఫీ లు తీసుకునే ప్రయత్నాలు చెయ్యొద్దని కోరారు. ఈ దిశలోనే విద్యుత్ స్తంభాలకు దూరంగా ఉండాలని పిల్లలను బయటకు వెళ్లకుండా తల్లిదండ్రులు జాగ్రత్త వహించాలని కోరారు. మండలంలో ఉన్న రైతులు తమ పంటలు పట్ల అప్రమత్తంగా ఉండాలని పంటలు తడవకుండా జాగ్రత్త వహించాలి అని కోరారు.

# బందిపోట్ల లాగా వ్యవహరిస్తున్న మావోయిస్టులు

### -ప్రజాదరణ కోల్పోయి దిక్కుతోచని స్థితిలో మావోయిస్టులు
### -జిల్లా అడిషనల్ ఎస్పీ ఆపరేషన్ టి సాయి మనోహార్

చర్ల , సూర్య (మేజర్ న్యూస్)-తెలంగాణ రాష్ట్రంలో మావోయిస్టుల దుశ్చర్యలు రోజు రోజుకి ఎక్కువవుతున్నాయని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అడిషనల్ ఎస్పీ ఆపరేషన్ టీ సాయి మనోహర్ ఈమధ్య కాలంలో చర్ల మండలంలోని జరిగిన కొన్ని హింసాత్మక సంఘటనల గురించి తీవ్రంగా స్పందించి ఒక ప్రకటనను విడుదల చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ . రాష్ట్ర విభజన జరిగిన తరువాత అటు ఏపీ రాష్ట్రంలోని విశాఖ సంత వ్యాపారులను దోచుకోవడం,అమాయక ప్రజల వాహనాలను అపహరించడం దగ్ధం చేయడం వంటి బందిపోటు చర్యలతో ఉనికి కోసం మావోయిస్టులు ప్రయత్నిస్తున్నారని పనీపాటా లేని కొంతమంది లంపేన్ యువకులను ఆర్.పి.సి కమిటీల పేర్లతో నియమించి,పోలీస్ ఇన్ ఫార్మర్ల నెపంతో చిరు వ్యాపారులపై దారిదోపిడి చర్యలకు పాల్పడుతున్న నిషేధిత సిపిఐ మావోయిస్టులు తెలంగాణ ప్రాంతాల్లో ప్రజాధరణ లేక ఉనికిని కోల్పోయి దిక్కుతోచని స్థితిలో ఉన్న నిషేధిత సిపిఐ తెలంగాణ మావోయిస్టు పార్టీ విచక్షణ కోల్పోయి తెలంగాణ-చత్తీస్గడ్ సరిహద్దు ఆదివాసి ప్రాంతంలో చిరువ్యాపారులను దారిదోపిడి చేస్తూ,అమాయక ప్రజల వాహనాలను తగలబెట్టడం,ఎత్తుకెళ్లడం వంటి చర్యలతో బందిపోట్ల లాగా వ్యవహరిస్తున్నారు.గత సంవత్సరం చర్ల మండలం తిప్పాపురం ప్రాంతంలో ఆదివాసీల పోడు భూముల్లో మొట్లు తీయడానికి ఆదివాసీలు మాట్లాడుకుని చర్ల నుండి తీసుకెళ్లిన ఒక జెసిబి వాహనాన్ని ఫారెస్ట్ అధికారులు ఆ జెసిబి యజమానిని బెదిరించి ట్రెంచ్ పని కోసం తీసుకెళ్లగా నిషేధిత సిపిఐ మావోయిస్టు పార్టీ సభ్యులు ఆ జెసిబి డ్రైవర్ ని తుపాకులతో చంపుతామని బెదిరించి జెసిబి ని అపహరించారు. అల్లుడు, కొడుకు ఇద్దరూ చనిపోయి



కూతురు,కోడలు మనుమరాళ్లను పోషిస్తూ షుగరు వ్యాధికి గురై మంచానికి పరిమితమైన ఆ జెసిబి ఓనర్ ఎన్నిసార్లు మావోయిస్టు పార్టీని సంప్రదించినా గాని జెసిబిని వదిలిపెట్టకుండా బెదిరించి పంపడం జరిగింది.వారం రోజుల క్రితం చర్ల మండలం పూసుకుప్ప గ్రామానికి చెందిన ఆదివాసీ రైతుల ధాన్యం బస్తాలను మార్కెట్కు తరలించడానికి వెళ్లిన ఒక లారీని మావోయిస్టు పార్టీ సభ్యులు పూసుకుప్ప అటవీ ప్రాంతంలో దారి కాచి అడ్డగించి దాన్యం బస్తాలను దించి లారీని తగలబెట్టడం జరిగింది.దానితో జీవనోపాధి కోసం సెకండ్ హ్యాండ్ లో లారీని కొన్న యజమాని మావోయిస్టుల అనాలోచిత దుర్మార్గపు చర్య వలన జీవనోపాధిని కోల్పోవడం జరిగింది.అదేవిధంగా గత కొంతకాలంగా చర్ల, దుమ్ముగూడెం,భద్రాచలం మరియు సమీప చత్తీస్గడ్ గ్రామాల నుండి వారాంతపు సంతలకు వెళ్లే చిరు వ్యాపారులను నిర్బంధించి వారిని చితకబాదుతూ వారి దగ్గర ఉన్న సరుకులను మావోయిస్టులు దోచుకోవడం,చిరు వ్యాపారులమని, ఆదివాసీలమని బ్రతిమాలిన వినకుండా పోలీస్ ఇన్ ఫార్మర్లనే నెపంవేసి హతమారుస్తామని బెదిరించి వారి దగ్గర ఉన్న నిత్యవసరాలను సరుకులను దోపిడీ చేస్తున్నారు.తెలంగాణ ప్రాంతంలో ప్రజల, ఆదివాసీల విశ్వాసాన్ని కోల్పోయిన మావోయిస్టు పార్టీ సరిహద్దు చతిస్గడ్ ప్రాంతంలో కొంతమంది పని పాట లేని లంపెన్ యువకులను ఆర్పిసి కమిటీల పేర్లతో నియమించి తోటి ఆదివాసీలపైనే మానసిక,భౌతిక దాడులకు ఉసిగొలుపుతూ ఇటువంటి అనేక దారి దోపిడీ,బందిపోటు చర్యలకు పాల్పడుతూ విచక్షణ కోల్పోయి ప్రవర్తిస్తున్నది.జల్,జంగిల్,జమీన్ కోసం ఆదీవాసి ప్రజల తరపున పోరాడుతున్నామని మాయమాటలు చెబుతూ,తమ స్వప్రయోజనాల కోసం ఆదీవాసిలపైనే భౌతిక,మానసిక దాడులకు పాల్పడుతూ,చత్తీస్గడ్ సంతలకు వెళ్లే చిరు వ్యాపారులను దోచుకుంటు జీవనోపాధిని దూరం చేస్తున్న మావోయిస్టులను తమ గ్రామాల్లోకి రానివ్వకుండా,అడవుల్లో తిరగకుండా బహిష్కరించాలని ఆదీవాసి ప్రజలకు విజ్ఞప్తి చేస్తున్నాము.అదేవిధంగా ఆదివాసీల పట్ల మావోయిస్టులు అనుసరిస్తున్న నిర్లక్ష్య వైఖరి పట్ల, భౌతిక,మానసిక దాడులను పట్ల,చిరు వ్యాపారుల,వాహన యజమానుల పైన మావోయిస్టు పార్టీ పాల్పడుతున్న దారి దోపిడీ,బందిపోటు ఉన్మాద చర్యల పట్ల ఆదివాసీ సంఘాల నాయకులు,పౌర సంఘాలు, ప్రజా ప్రతినిధులు,మీడియా ప్రతినిధులు తమ వైఖరిని తెలియజేస్తూ ఖండించాలని విజ్ఞప్తి చేశారు.

# సామాన్యుడు కూడా శక్తివంతంగా మారవచ్చు

### - ప్రముఖ సైకాలజిస్ట్ డా. ప్రత్యూష సుబ్బారావు
### - ప్రకృతి ఆశ్రమం ఆధ్వర్యంలో ప్రోగ్రామింగ్ ఆఫ్ మైండ్ పై సదస్సు

కొత్తగూడెంటౌన్, సూర్య (మేజర్‌న్యూస్) - కులాలకు, మతాలకు, ప్రాంతాలకు, రాజకీయాలకు, అతీతంగా శక్తివంతమైన ఆలోచనలు, నమ్మకాలు, అలవాట్లు, ప్రవర్తనలతో ఉన్న సామాన్యులు కూడా శక్తివంతంగా మారవచ్చని, ప్రముఖ సైకాలజిస్ట్, సైకాలజిస్ట్ డాక్టర్స్ అసోసియేషన్ ఏపీ అధ్యక్షులు, డా. ప్రత్యూష సుబ్బారావు అన్నారు. విద్యానగర్‌లోని, ఏవి ఫంక్షన్ హాల్‌లో, ప్రకృతి ఆశ్రమం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన 'ప్రోగ్రామింగ్ ఆఫ్ మైండ్' అనే అనే కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ప్రకృతి ఆశ్రమం గౌరవాధ్యక్షులు డా. బత్తుల కృష్ణయ్య అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో డా. సుబ్బారావు మాట్లాడుతూ.. ప్రపంచ మేధావులు తేల్చినటువంటి గొప్ప పరిశోధన ద్వారా, ఒక మనిషి తన ఆలోచనలను, తను నియంత్రించుకోగలిగితే, ఉన్నతమైన స్థానంలోకి వెళ్లగలరని ఆయన వెల్లడించారు. అనేకమంది సామాన్య కుటుంబాలలో జన్మించిన వ్యక్తులు, వాళ్ళ ఆలోచనలను, అలవాట్లను సరి చేసుకోవడం ద్వారా, అత్యుత్తమ వ్యక్తిత్వంతో, ప్రపంచస్థాయి నాయకత్వంలోకి వెళ్లిన అనేక ఉదాహరణలను ఆయన ఈ సందర్భంగా వివరించారు. ప్రతి ఒక్కరూ ఈ సమాజం మారాలి, టీచర్లు మారాలి, మేధావులు మారాలి, తల్లిదండ్రులు మారాలి, పిల్లల మారాలి, అని అనుకోవడం బదులు, వారే మారి చూపించాల్సిన అవసరం ఉందని ఆయన స్పష్టం చేశారు. ఈ సకల చరాచర జీవరాసులలో, మనిషికి మాత్రమే మారగలిగే






అవకాశం ఉందని ఆయన అన్నారు. మనం మారడం ద్వారా, మన కుటుంబాలు, మన గ్రామాలు, మన మండలాలు, మన జిల్లాలు, మన రాష్ట్రాలు, చివరికి మన దేశం.. సమాజం లో మార్పు వస్తుందన్నారు. మనం ఏ పని చేసినా ఎక్సలెంట్ గా చేయగలిగితే, మార్పు తద్యంగా వస్తుందని తెలిపారు. ఆనందం, ఆరోగ్యం ప్రతి మనిషి హక్కు అని, ఆనందంగా, ఆరోగ్యంగా ఉంటేనే ఏదైనా సాధించవచ్చున్నారు. ఈ మారడం కూడా ఒక అంటువ్యాధని, మార్పు స్టార్ట్ అయితే, అది దావణంలా వ్యాపిస్తుందని తెలిపారు. అనంతరం విజయవాడకు చెందిన మెజీషియన్, ఆర్‌టి ఎంపిడిఓ ఆదినారాయణ మ్యాజిక్ ప్రోగ్రాం ద్వారా సభికులను కట్టిపడేశారు. ప్రకృతి ఆశ్రమం సభ్యులు డిపిఆర్‌ఓ శీలం శ్రీనివాస్, సింగరేణి ఏజీఎం డీజీఎంలు గోనే శ్రీకాంత్, శ్యామ్సుందర్, చంద్రశేఖర్, పాల్వంచ ప్రభుత్వ డిగ్రీ కళాశాలల ప్రిన్సిపాల్ డా. చిన్నప్పయ్య, అసిస్టెంట్ ప్రొఫెసర్స్ డా. వెంకట్, డా. విజయ్‌లు డా. సుబ్బారావుకి మొక్కలు అందించి అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్‌టిఐపిఎస్ ఏపీ రాష్ట్ర అధ్యక్షులు ఎస్‌కె.నజీమ్, పరమానందం పరివారం సభ్యులు, విశ్వమానవ పరిపూర్ణలు, ఆశ్రమ నిర్వాహకులు జేబీ శౌరి, సుగుణరావు, కేహెచ్.ప్రసాద్, మొక్కల రాజశేఖర్, నరేష్, ముస్తఫాలు పాల్గొన్నారు

# మిచౌంగ్ తుపాను పట్ల అప్రమత్తంగా ఉండండి

### - ఉమ్మడి జిల్లా ప్రజలకు పొంగులేటి శీనన్న సూచన
### - ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం కలెక్టర్లకు, సీపీకి ఫోన్ చేసి పరిస్థితిపై ఆరా

కొత్తగూడెం,సూర్య(మేజర్ న్యూస్) - మిచౌంగ్ తుపాను ప్రభావంతో ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా వర్షాలు కురుస్తుండడంతో ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని తెలంగాణ కాంగ్రెస్ ప్రచార కమిటీ కో చైర్మన్, పాలేరు అసెంబ్లీ విజేత పొంగులేటి శ్రీనివాసరెడ్డి సూచించారు. మంగళవారం ఆయన హైదరాబాద్ నుంచి భద్రాద్రి కొత్తగూడెం కలెక్టర్ డాక్టర్ ప్రియాంక ఆలా, ఖమ్మం కలెక్టర్ వీపీ. గౌతమ్, సీపీ విష్ణు ఎస్.వారియర్ కు ఫోన్ చేసి ఇక్కడి



పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. లోతట్టు ప్రాంతాలు, వాగులు, చెరువుల వెంబడి వరద తాకిడితో ఎలాంటి నష్టం జరగకుండా అక్కడి అధికారులను అప్రమత్తం చేయాలని సూచించారు. ఉమ్మడి జిల్లా అధికారులు, సిబ్బంది నిరంతరం క్షేత్రస్థాయిలో పర్యవేక్షిస్తూ.. వరద సహాయక చర్యలను చేపట్టాలని అన్నారు. అవసరమైతే ఎన్డీఆర్ఎఫ్ సిబ్బంది సంఖ్య పెంచుకుని.. మెరుగైన సేవలు అందేలా చూడాలని తెలిపారు. ఎలాంటి లోటుపాట్లు తలెత్తకుండా ప్రతిఒక్కరినీ అప్రమత్తం చేయాలని కోరారు.

## మృత్తిక ఆరోగ్య పరిరక్షణకు పాటుపడాలి



అశ్వారావుపేట సూర్య, (మేజర్‌న్యూస్)-ఉద్యాన పరిశోధన స్థానం అశ్వరావుపేట ఆధ్వర్యంలో మంగళవారం అంతర్జాతీయ మృత్తికా దినోత్సవంను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉద్యాన శాస్త్రవేత్త విజయ కృష్ణ మాట్లాడుతూ ఆహార పంటలు పండించడానికి అవసరమైన ఆరోగ్యకర నెలలు పరిరక్షణకు ప్రజల్లో అవగాహన కల్పించడానికి గాను ఇంటర్నేషనల్ యూనియన్ ఆఫ్ సాయిల్ సైన్సెస్(ఎయుఎస్ఎస్) ప్రతి సంవత్సరం ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తుందని అన్నారు. నేలలు, నీరు జీవానికి ఆధారం అనే నినాదంతో ప్రపంచవ్యాప్తంగా పలు కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఆహారానికి నేలనే ఆధారం అని భూసారం పైనే పంట దిగుబడి ఆధారపడి ఉంటుందని మృత్తిక ఆరోగ్య పరిరక్షణకు ప్రతి ఒక్కరూ పాటుపడాలని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా భూసార పరిరక్షణకు సంబంధించిన ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో ఎండి హుస్సేన్, ఏఈఓ కట్టా సుబ్బారావు, నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర ఫుట్ బాల్ పరిశీలకునిగా ప్రేమ్ కుమార్ బాధ్యతలు


కొత్తగూడెంటౌన్ ,సూర్య(మేజర్ న్యూస్) - రాష్ట్ర స్థాయి ఫుట్ బాల్ పోటీలకు పరిశీలకులుగా భద్రాద్రి కొత్తగూడెం కు చెందిన ఫుట్ బాల్ జాతీయ క్రీడాకారుడు బట్టు ప్రేమ్ కుమార్ ఎంపిక అయ్యారు. ఈ మేరకు డైరెక్టర్ స్కూల్ ఎడ్యుకేషన్ వారి అనుమతితో రాష్ట్ర పాఠశాల క్రీడా సమాఖ్య కార్యదర్శి రామిరెడ్డి ఉత్తర్వులు జారీ చేశారు. ఈ నెల 8 నుంచి 10 వరకు మహబూబునగర్ నందు మూడు రోజుల పాటు జరగనున్న రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొనే జిల్లా జట్ల నుంచి



ప్రతిభ కనపరచిన క్రీడాకారులను జాతీయ జట్టుకు ఎంపిక చేసే ప్రక్రియ లో ప్రధాన భూమికను ప్రేమ్ కుమార్ పోషించనున్నారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, కే టిపిఎస్ , పాల్వంచ లో వ్యాయామ ఉపాధ్యాయునిగా పనిచేస్తున్న ప్రేమ్ కుమార్ రాష్ట్ర ఫుట్బాల్ క్రీడారంగంలో చిర పరిమితులు. పలు జాతీయ స్థాయి ఫుట్బాల్ పోటీల్లో పాల్గొని ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ జట్టుకు నాయకత్వం వహించారు. భద్రాద్రి జిల్లా నుంచి మొట్ట మొదటిసారిగా రాష్ట్ర పరిశీలకులుగా ప్రేమ్ కుమార్ ఎంపిక అవడంపట్ల ఉమ్మడి జిల్లాల విద్యాశాఖాధికారులు ఎం .వెంకటేశ్వరచారి , ఈ.సోమ శేఖర శర్మ అభినందనలు తెలియజేశారు.

# తుఫాన్ పట్ల ప్రజలను అప్రమతం చేయాలి

## –బీసీ సెల్ రాష్ట్ర ఉపాధ్యాక్షుడు నూక హనుమంతరావు



**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**

తుఫాన్ పట్ల ప్రజలను అప్రమతం చేయాలని టీడీపీ బీసీ సెల్ రాష్ట్ర ఉపాధ్యాక్షుడు నూక హనుమంతరావు పిలుపునిచ్చారు.మండల కేంద్రంలో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ... జిల్లాలో ఉరుములు,మెరుపులు మరియు ఈదురు గాలులతో కూడిన వర్షాలు వస్తున్నందున్న ప్రజలు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని అన్నారు. కావునా ప్రజలు ఇంట్లో నుంచి ఎవరూ బయటకు రాకుండా చూడాలని కోరారు.రైతులు వరి కోతలు తాత్కాలికంగా వాయిదా వేసుకోవాలని కోరారు. వ్యవసాయ పనులు చేయకుండా చూసుకోవాలని అన్నారు. వరి కోసిన రైతులు ధాన్యం ను ముందు జాగ్రత్తగా సురక్షిత ప్రాంతాలకు తరలించాలని సూచించారు.టార్పాలిన తో తడవకుండా కప్పుకునేందుకు వెంటనే కోరారు.గ్రామాలలో వర్షాల కారణంగా విద్యుత్ స్తంభాలను ఎవరు తాకకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.

# నూతన ముఖ్యమంత్రికి శుభాకాంక్షలు తెలిపిన

## – వైరా మున్సిపల్ చైర్మన్ సూతకాని జైపాల్



**వైరాసూర్యమేజర్ న్యూస్:**

తెలంగాణ రాష్ట్ర మూడవ ముఖ్యమంత్రిగా నియమితులైన రేవంత్ రెడ్డి ని కలిసి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మరియు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి సమక్షంలో శుభాకాంక్షలు తెలియజేస్తున్న వైరా మున్సిపల్ చైర్మె న్ సూతకాని జైపాల్ మరియు వైరాఆర్యవైశ్య ప్రముఖులు మిట్టపల్లి నాగి తదితరులు వున్నారు.

# "అండగానేనుంటా" వైరా ఎమ్మెల్యే మాళోత్ రాందాస్ నాయక్



**వైరాసూర్య మేజర్ న్యూస్:–**

తూచాంగ్ తుఫాన్ ఉధృతంగా ఉన్న నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచిం చారు ఎం.ఎల్.ఏ రాందాస్ నాయక్ మంగళవారం నియోజకవర్గంలో తుఫాను ప్రబావంపై ఓ ప్రకటన విడుదల చేశారు.పంట చేతికొస్తున్న సమయంలో అకాల వర్షం రైతన్నలను కోలుకోలేని దెబ్బ తీస్తుందని,రైతులకు అన్ని విధాలుగా అండగా ఉంటానని, అధికారులు అందుబాటులో ఉండాలని, నియోజవర్గ స్థాయి అధికారులు హెడ్ క్వార్టర్ ఉంటూ క్షేత్రస్థాయిలో తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. తుఫాన్ కారణంగా ఎక్కడైనా ఆస్తి,పంట నష్టం జరిగితే తక్షణమే సంబంధిత అధికారు లకు సమాచారం ఇవ్వాలని కోరారు. తుఫానుకు సంబంధించిన రక్షణ చర్యలపై జిల్లా కలెక్టర్ తో మాట్లాడటం జరిగిందని, ప్రజలు అధైర్య పడవద్దని, అన్ని విధాల ప్రభుత్వం ఆదుకుంటుందని పేర్కొ న్నారు. తుఫాన్ ప్రభావం తగ్గే వరకు ప్రజలు బయటకు రావద్దని కోరారు.

# భారీ వర్షాల దృష్ట్యా అధికారులు అప్రమత్తంగా వుండాలి

## – నేడు , ప్రభుత్వ ప్రయివేటు కళాశాలలకు సెలవు
## – జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్



**ఖమ్మం, సూర్య బ్యూరో ..**

భారీ వర్షాల నేపథ్యంలో అధికారులు అప్రమత్తంగా వుంటూ, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ అన్నారు. మంగళవారం నూతన కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి, కలెక్టర్, అధికారులతో సహాయ చర్యలపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, భారీ వర్షాల దృష్ట్యా నేడు (బుధవారం) ప్రభుత్వ, ప్రయివేటు పాఠశాలలు, కళాశాలలకు సెలవు ప్రకటిస్తున్నట్లు తెలిపారు. గురుకులాలు, కెజిబివిలు, అన్ని హాస్టళ్లలోని విద్యార్థులు హాస్టళ్లలోనే ఉండేలా చర్యలు చేపట్టాలన్నారు. మధిర లో లోతట్టు ముంపు ప్రాంతాల ప్రజలను ముందస్తుగా పునరావాస కేంద్రాలకు తరలించాలన్నారు. పునరావాస కేంద్రాలకు బాధితులు వెళ్లేలా మోటివేట్ చేయాలన్నారు. పునరావాస కేంద్రాల్లో వసతి, భోజనం, మౌళిక సదుపాయాల కల్పన చేయాలన్నారు. బిల్ కలెక్టర్లు, వార్డు అధికారులు పునరావాస కేంద్రాల్లో ప్రజలకు అందుబాటులో ఉండాలన్నారు. అధికారులు, సిబ్బంది ఫోన్ కు అందుబాటులో ఉండాలని, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరిగినా ఎదుర్కొనేలా సంసిద్ధంగా, అప్రమత్తంగా అన్నారు. ఆస్తి, ప్రాణ నష్టం జరగకుండా అధికారులు ప్రధాన కార్యస్థానంలో వుంటూ, నిరంతర పర్యవేక్షణతో, అన్ని ముందస్తు చర్యలు చేపట్టాలని ఆయన తెలిపారు. సహాయం కొరకు ప్రజలు కలెక్టరేట్ లో ఏర్పాటుచేసిన కంట్రోల్ రూమ్ టోల్ ఫ్రీ



నెం. 1077, 9063211298 కు కాల్ చేయాలని కలెక్టర్ అన్నారు.ఈ సమీక్షలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి. సత్యప్రసాద్, శిక్షణ సహాయ కలెక్టర్ మయాంక్ సింగ్, ఇరిగేషన్ ఎస్.ఈ. నరసింగ రావు, జిల్లా పంచాయతీ అధికారి హరికిషన్, జిల్లా విద్యా శాఖ అధికారి సోమశేఖర శర్మ, ముఖ్య ప్రణాళిక అధికారి శ్రీనివాస్, ఇరిగేషన్ అధికారులు వెంకటేశ్వర రావు, వెంకట రామారావు కలెక్టరేట్ ఏ.ఓ. అరుణ, డివిజనల్ పంచాయతీ అధికారి పుల్లారావు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# తుపాన్ పట్ల అప్రమత్తంగా ఉండండి !!

## –మాజీ మంత్రి,ఖమ్మం ఎమ్మెల్యే తుమ్మల నాగేశ్వరరావు
## –అధికారులకు,ప్రజలకు సూచన...

**ఖమ్మం, సూర్య బ్యూరో**

మిచౌంగ్ తుపాన్ నేపథ్యంలో వుమ్మడి ఖమ్మం జిల్లా కలెక్టర్లు,ఎస్పీలు, వున్నతాధికారులు అప్రమత్తంగా ఉండాలని మాజీ మంత్రి,ఖమ్మం ఎమ్మెల్యే తుమ్మల నాగేశ్వరరావు సూచించారు... ముఖ్యంగా ఉమ్మడి ఖమ్మం జిల్లా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి సరిహద్దు ప్రాంతం అవడం వలన తుపాన్ ప్రభావం ఎక్కువగా వుండే అవకాశం ఉన్నందున ఖమ్మం,భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల కలెక్టర్లు,ఎస్పీలు అప్రమత్తంగా ఉండాలని, సామాన్య ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా,రైతుల పంటలు తడిచి అధిక నష్టం



వాటిల్లకుండా తగిన జాగ్రత్తలు తీసుకుని ప్రత్యామ్నయ ఏర్పాట్లు చేయాలని రెండు జిల్లాల కలెక్టర్లకు సూచించారు... .అదేవిధంగా అత్యవసరమైన పరిస్థితుల్లో తప్ప రాత్రి వేళల్లో ప్రయాణాలు చేయొద్దని ప్రజలకు విజ్ఞప్తి చేశారు,రోడ్లపై ఎక్కడ లారీలు నిలుపుదల చెయ్యనివ్వొద్దని పోలీసు అధికారులకు సూచిం చారు,సామాన్య ప్రజలకు ఏటువంటి ఇబ్బందులు తలెత్తకుండా తగిన చర్యలు తీసుకోవాలని అధికారులకు పలు సూచనలు జారీ చేశారు......

# జనగామ జెడ్పీ చైర్మన్ మృతికి ఎంపీ నామ నాగేశ్వరరావు సంతాపం

## – సంపత్ రెడ్డి మృతి బీఆర్ ఎస్ పార్టీకి తీరని లోటు, – ఎంపీ నామ నాగేశ్వరరావు

**ఖమ్మం, సూర్య బ్యూరో**

జనగామ జడ్పీచైర్మన్ పాగాల సంపత్‌రెడ్డి మృతికి బీఆర్ఎస్ లోక్ సభా పక్ష నేత, ఖమ్మం పార్లమెంట్ సభ్యులు నామ నాగేశ్వరరావు మంగళవారం ఒక ప్రకటనలో సంతాపం తెలిపి, నివాళులు అర్పించారు. సంపత్ రెడ్డి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. బీఆర్ఎస్ వ్యవస్థాపక సభ్యుల్లో ఒకరైన పాగాల సంపత్‌రెడ్డి హఠాన్మరణం తనను ఎంతగానో బాధించిందన్నారు. ఆయన తో ఉన్న



అనుబంధాన్ని గుర్తు చేసుకొని, బాధపడ్డారు. కేసీఆర్ వెంట సైనికుడిలా ఉండి పని చేశారని, సంపత్‌రెడ్డి మరణం ప్రతి బీఆర్ఎస్ కార్యకర్తను కలచి వేసిందన్నారు. జిల్లా పార్టీ అధ్యక్షుడిగా సంపత్‌రెడ్డి క్రియాశీలకంగా పని చేశారని, పార్టీ ఏ కార్యక్రమం ఇచ్చినా నిబద్ధతతో పనిచేస్తూ విజయవంతం చేశారన్నారు. సంపత్‌రెడ్డి మరణం పార్టీకి తీరని లోటన్న నామ , వారి కుటుంబానికి పార్టీ అన్ని విధాలుగా అండగా ఉంటు %శీ%దని నామ నాగేశ్వరరావు అన్నారు.

# ప్రజాతీర్పును గౌరవిస్తాం



**– ప్రజలు మార్పుని కోరుకున్నారు..**
**– మున్సిపల్ చైర్పర్సన్ కాపు సీతాలక్ష్మి కౌన్సిలర్లు**

కొత్తగూడెం, సూర్య (మేజర్‌న్యూస్) – ఓటర్లు మార్పుని కోరుకున్నారని తమకు సహకరించిన ప్రతి ఒక్క నాయకునికి అధికారులకు ఓటర్లకు చైర్పర్సన్ కాపు సీతాలక్ష్మి, కౌన్సిలర్లు కృతజ్ఞతలు తెలియచేశారు. మంగళవారం బిఆర్ఎస్ పార్టీ కొత్తగూడెం జిల్లా తెలంగాణ భవనంలో అత్యవసర సమావేశం నిర్వహించిన చైర్‌పర్సన్ కాపు సీతాలక్ష్మి, వైస్‌చైర్మన్ దామోదర్, కౌన్సిలర్లు, బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నికల వరకే రాజకీయాలు చూడాలని తధానంతరం అన్ని వర్గాల ప్రజల సంక్షేమమే అభివృద్ధి ధ్యేయంగా ముందుకు సాగాలని ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చాలని వారన్నారు. ఎమ్మెల్యే అభ్యర్థి వనమా వెంకటేశ్వరరావు ఓటమితో నిరాశ చెందామని ప్రజల కొరకు ప్రజల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తామని కృంగిపోయే పరిస్థితి లేదని రెట్టింపు ఉత్సాహంతో పని చేస్తామని వారన్నారు. ఎమ్మెల్యేగా వనమా వెంకటేశ్వరావు ఉన్నప్పుడు పార్టీలకు అతీతంగా అందరికీ సంక్షేమ పథకాలు అందేలా చూశారని అదే తరహాలో పార్టీలకు అతీతంగా అందర్నీ సమానంగా చూడాలని వారన్నారు. ఎంతో కష్టపడ్డామని రాత్రనకా పగలనకా సంక్షేమ పథకాలు వివరిస్తూ ఓటర్లను చైతన్య పరచామని తెలిపారు. గత 3 రోజులుగా సోషల్ మీడియాలో బిఆర్ఎస్ కౌన్సిలర్ల మీద వస్తున్న అసత్య ఆరోపణల వార్తలను తీవ్రంగా ఖండిస్తున్నామని వారన్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సిపిఐ ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావుకు శుభాకాంక్షలు తెలియచేశారు. ఈ కార్యక్రమాల్లో కౌన్సిలర్లు, బిఆర్ఎస్ నాయకులు రజాక్, యూసుఫ్, సుందర్ రాజు, మాచర్ల శ్రీనివాస్, పిడుగు శ్రీనివాస్, మాధ శ్రీరాములు, తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా ఉన్నతాధికారులకు అభినందనలు తెలిపిన సాబీర్ పాషా





కొత్తగూడెం,సూర్య (మేజర్ న్యూస్) – జిల్లాలో ఐదు నియోజకవర్గాల్లో అసెంబ్లీ ఎన్నికలు సమర్థవంతగా నిర్వహించడం పట్ల జిల్లా కలెక్టర్ ప్రియాంక అలా, జిల్లా ఎస్పీ వినీత్ జిలతోపాటు పలువురు అధికారులను కలిసి సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా అభినందనలు తెలిపారు. అధికారులకు పుష్పగుచ్చాన్ని అందించి శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా సాబీర్ పాషా మాట్లాడుతూ రాజకీయ పక్షాలు, అభ్యర్థులు, అధికారులు సమన్వయంతో పనిచేయడం వల్లే ఎన్నికలు ప్రశాంతయుత వాతావరణంలో జరిగాయని, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు, సాంకేతిక ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవడంవెల్లే ఎన్నికల ప్రక్రియ ప్రశాంతంగా ముగిసిందని అన్నారు. భవిషత్తులో సమన్వయంతో పనిచేసి ప్రజా సమస్యల పరిస్కారంకోసం కృషిచేస్తామని తెలిపారు.

## ఐఎన్‌టియుసిలోకి కిష్టారాం ఓసి నుండి భారీ చేరికలు

కొత్తగూడెం సింగరేణి, సూర్య (మేజర్‌న్యూస్) – తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ ని భారీ మెజార్టీతో గెలిపించిన సందర్భంగా అందులో భాగం అయినటువంటి కిష్టారం ఓసి కార్మికులకు ఐఎన్‌టియుసి ఆధ్వర్యంలో మంగళవారం కృతజ్ఞత సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా ఐఎన్‌టియుసి జనరల్ సెక్రటరీ త్యాగరాజన్, వైస్ ప్రెసిడెంట్ ఆల్బర్ట్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు కాంగ్రెస్ పార్టీ గెలుపులో భాగమైనటువంటి కార్మికులందరికీ కృతజ్ఞతలు తెలియజేశారు. అనంతరం కార్మికులు ఉత్సాహంతో ఐఎన్‌టియుసి యూనియన్‌కి ఆకర్షితులై యూనియన్ నాయకత్వం ఆధ్వర్యంలో యూనియన్ జండా కప్పుకొని యూనియన్‌లో చేరారు. అనంతరం త్యాగరాజన్, ఆల్బర్ట్ మాట్లాడుతూ ఐఎన్‌టియుసి సంఘం నాటి నుంచి నేటి వరకు కార్మిక వర్గం వెన్నంటే ఉండి, కార్మికుల కష్టసుఖాల్లో భాగమైందని, కార్మిక వర్గం కోసం ఎనలేని పోరాటాలు చేసిందని వారు గుర్తుచేశారు. కార్మికుల ఆదరణతో, సంపూర్ణ మద్దతుతో యూనియన్ మరింత ముందుకు వెళుతుందని ఆ వైపుగా కార్మిక వర్గం ఐఎన్‌టియుసిని ఆదరించాలని వారు విజ్ఞప్తి చేశారు. అలాగే రేపు జరిగే సింగరేణి ఎన్నికలలో ఐఎన్‌టియుసి గడియారం గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు రావి నాగేశ్వరరావు, మంతెన బాలకృష్ణ, ఎన్.రామారావు జేవిఆర్‌ఓసి ఫిట్ సెక్రటరీ, తిరుమలరావు జేవిఆర్‌ఓసి అసిస్టెంట్ ఫిట్ సెక్రటరీ, తదితరులు పాల్గొన్నారు.



## మిచౌంగ్ తుఫాను దృష్ట్యా జిల్లాకు రెడ్ అలర్ట్..

**– జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అల**



కొత్తగూడెం, సూర్య (మేజర్‌న్యూస్) – భారీ వర్ష సూచన దృష్ట్యా బుధవారం అన్ని యాజమాన్యాల పాఠశాలలు, జూనియర్ కళాశాలలు, అంగన్వాడీ కేంద్రాలు, విద్యా సంస్థలకు సెలవు ప్రకటించినట్లు జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అల మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. హాస్టల్ విద్యార్థులు బయటకు రాకూడదు.. హాస్టళ్లలోనే వుండాలి. సహాయానికి జిల్లా కంట్రోల్ రూం 08744241950 కు ఫోన్ చేయాలని సూచించారు.. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, అత్యవసరమైతే తప్ప ఇళ్ల నుండి బయటికి రావొద్దని కలెక్టర్ ఆమె ప్రకటనలో పేర్కొన్నారు.

## మృత్తిక ఆరోగ్య పరిరక్షణకు పాటుపడాలి

**అశ్వారావుపేట సూర్య, మేజర్‌న్యూస్**

ఉద్యాన పరిశోధన స్థానం అశ్వరావుపేట ఆధ్వర్యంలో మంగళవారం అంతర్జాతీయ మృత్తికా దినోత్సవంను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉద్యాన శాస్త్రవేత్త విజయ కృష్ణ మాట్లాడుతూ ఆహార పంటలు పండించడానికి అవసరమైన ఆరోగ్యకర నెలలు పరిరక్షణకు ప్రజల్లో అవగాహన కల్పించడానికి గాను ఇంటర్నేషనల్ యూనియన్ ఆఫ్ సాయిల్ సైన్సెస్(ఎయుఎస్‌ఎస్) ప్రతి సంవత్సరం ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తుందని అన్నారు. నేలలు మరియు నీరు జీవానికి ఆధారం అనే నినాదంతో ప్రపంచవ్యాప్తంగా పలు కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఆహారానికి నేలనే ఆధారం అని భూసారం పైనే పంట దిగుబడి ఆధారపడి ఉంటుందని మృత్తిక ఆరోగ్య పరిరక్షణకు ప్రతి ఒక్కరూ పాటుపడాలని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా భూసార పరిరక్షణకు సంబంధించిన ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో ఎండి హుస్సేన్, ఏఈఓ కట్టా సుబ్బారావు, నరేందర్ తదితరులు పాల్గొన్నారు.



## అత్యవసరమైతే తప్ప.. ప్రయాణాలు చేయొద్దు

**– వాగులు, చెరువుల వద్దకు ఎవరూ వెళ్లొద్దు**

**– ప్రజలకు ధైర్యం చెప్పిన మాజీ ఎమ్మెల్యే జలగం**

**కొత్తగూడెం, సూర్య (మేజర్‌న్యూస్)** – రాష్ట్ర వ్యాప్తంగా కురుస్తున్న వర్షాలతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జలగం వెంకటరావు అన్నారు. నియోజకవర్గంలో వరద ఉధృతంగా ప్రవహించే ప్రాంతానికి ప్రజలు వెళ్లొద్దన్నారు. రాబోయే 24 గంటల్లో భారీ వర్షాలు ఉన్నాయని వాతావరణ శాఖ హెచ్చరించినందున ప్రజలు అత్యవసరమైతే తప్ప బయటకు రావొద్దన్నారు. వాగులు, రోడ్లు, బ్రిడ్జిపై నుంచి వెళ్తున్న వరుద ప్రవాహాన్ని దాటే ప్రయత్నం చేయొద్దన్నారు. సెల్ఫీల కోసం పొంగుతున్న వాగు లు, చెరువుల వద్దకు ప్రజలు వెళ్లొద్దని సూచించారు. పత్తి, వరి రైతులకు ఈ వర్షం నుండి పంటను కాపాడుకునేందుకు ఏర్పాట్లు చేసుకోవాలని సూచించారు. వచ్చే రెండు రోజులు వర్షాలు కురుసే అవకాశం ఉందని, రైతులు అప్రమత్తంగా ఉండాలన్నారు.రైతులకు ఏమైనా సందేహాలుంటే సంబంధిత వ్యవసాయ విస్తరణ అధికారులను ఫోన్ ద్వారా సంప్రదించి నివృత్తి చేసుకోవాలని సూచించారు. జలగం యువసేన నాయకులు కార్యకర్తలు ఎప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉంటూ అవసరమైన సహాయక చర్యలు చేయాలని సూచించారు.



# పలు గ్రామాల్లో వర్షార్పణం





## రైతులు కన్నీరు మున్నీరుగా ఆవేద

**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**

గత రెండు రోజుల నుంచి కురుస్తున్న వర్షం వలన నేలకొండపల్లి మండలం అతలాకుతలమైంది. రైతుల చేతి వద్ద కు వచ్చిన వరి చేతికందకుండానే నేలపాలైంది. మరి కొద్ది రోజులలో పంట చేతికి రానున్న వరి పొలాలు నేలను తాకటంతో రైతులు కన్నీరు మున్నీరుగా విలపిస్తున్నారు.నేలకొండపల్లి మండలం లోని మంగాపురం తండా వరి పొలాలు ఇంకా కోతలు ప్రారంభం కావాల్సి ఉంది. కాగా ఈ పొలాలు మొత్తం వానలకు నేలమట్టమయ్యాయి. గ్రామానికి చెందిన భూక్యా బక్క అనే కౌలు రైతు పరిస్థితి దారుణం. తనకున్న ఆర ఎకరం తో పాటు. మరో ఎకరంన్నర పొలం ను కౌలు కు తీసుకుని వరి సాగు చేశారు. కానీ వర్షం వలన రెండెకరాలు వరి కూడ నెలకు వాలింది. మంగళవారం పొలం ను చూసి పొలంలోనే పడకుని బోరున విలపించారు. నేలకొండపలి వ్యవసాయ మార్కెట్ యార్డు లో కొనుగోలు కేంద్రం ప్రారంభించకపోవడంతో రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు. యాల్లో గణపతి రోజుల క్రితం నుంచి ధాన్యమును రైతులు యాడ్లో ఆరబెట్టారు. గత రెండు రోజుల నుంచి ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షం కారణంగా దాన్ని తడిసి ముద్దయింది. అంతేకాకుండా వరద నీటికి ధాన్యం కొట్టుకుపోఇంది. ఆరుగాలం పండించిన పంట కళ్ళముందే నీటిలో కొట్టుకుపోవడంతో రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. భైరవుని పల్లిలో రైతులు ధాన్యం రాశుల మధ్య నీరు చేరి తడిసి ముద్దయ్యాయి. పలు గ్రామాలలో రహదారుల వెంట ఆరబెట్టిన ధాన్యం వర్షార్పణ అవుతున్నాయి. అనేక గ్రామాల్లో పొలాలు కల్లాల్లోనే ధాన్యం నిల్వ ఉన్నాయి. సంబంధిత అధికారులు ఇప్పటికైనా స్పందించి తగు చర్యలు తీసుకోవాలని నష్టపోయిన రైతులను గుర్తించి పరిహారం ఇవ్వాలని పలు రైతులు డిమాండ్ చేస్తున్నారు.

## గ్రామాల్లో రైతులు జాగ్రత్తలు తీసుకోవాలి

**తుపాన్ ప్రభావం తో రైతులు అప్రమతంగా ఉండాలి**

**మండల వ్యవసాయాధికారి అరుణ కుమారి**

**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**



మండలం లోని పలు గ్రామాలలో మంగళవారం వ్యవసాయాధికారి దేశబోయిన అరుణ కుమారి పర్యటించారు.రైతులకు పలు సూచనలు, సలహాలు అందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ..తుపాన్ ప్రభావం తో రైతులు అప్రమతంగా ఉండాలని సూచించారు.కోతలు పూర్తయిన చోట ధాన్యపు రాశులు తడవకుండా టార్పాలిన్ పట్టాలతో లేదా యూరియా బస్తాలతో కప్పి భద్రపరుచుకోవాలని సూచించారు. వర్షాలు పడే అవకాశం ఉన్నందున్న పురుగు మందులు పిచికారి, రసాయన ఎరువులు వేయటం చేయవద్దన్నారు. రైతులు మెరుపులు వచ్చే సమయంలో టవర్ల కింద, చెట్ల కింద కూర్చోవటం మంచిది కాదని అన్నారు. విద్యుత్ మోటార్లు ఆన్ చేయటం వంటివి చేయకూడదని అన్నారు. వాతావరణం పరిస్థితులను గమనిసూ వరి కోతలు చేపటాలి. వీలెనంత వరకూ వరి తాత్కాలికంగా వాయిదా వేసుకోవాలని సూచించారు. రైతులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.ఆమె వెంట ఏ ఈ ఓ లు,పలువురు రైతులు పాల్గొన్నారు.

## మిచౌంగ్ తుపాను పట్ల అప్రమత్తంగా ఉండండి

**– ఉమ్మడి జిల్లా ప్రజలకు పొంగులేటి శీనన్న సూచన**

**– ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం కలెక్టర్లకు, సీపీకి ఫోన్ చేసి పరిస్థితిపై ఆరా**



ఖమ్మం: మిచౌంగ్ తుపాను ప్రభావంతో ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా వర్షాలు కురుస్తుండడంతో ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని తెలంగాణ కాంగ్రెస్ ప్రచార కమిటీ కో చైర్మన్, పాలేరు అసెంబ్లీ విజేత పొంగులేటి శ్రీనివాసరెడ్డి సూచించారు. మంగళవారం ఆయన హైదరాబాద్ నుంచి భద్రాద్రి కొత్తగూడెం కలెక్టర్ డాక్టర్ ప్రియాంక ఆలా, ఖమ్మం కలెక్టర్ వీపీ. గౌతమ్, సీపీ విష్ణు ఎస్.వారియర్ కు ఫోన్ చేసి ఇక్కడి పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. లోతట్టు ప్రాంతాలు, వాగులు, చెరువుల వెంబడి వరద తాకిడితో ఎలాంటి నష్టం జరగకుండా అక్కడి అధికారులను అప్రమత్తం చేయాలని సూచించారు. ఉమ్మడి జిల్లా అధికారులు, సిబ్బంది నిరంతరం క్షేత్రస్థాయిలో పర్యవేక్షిస్తూ.. వరద సహాయక చర్యలను చేపట్టాలని అన్నారు. అవసరమైతే ఎన్డీఆర్ఎఫ్ సిబ్బంది సంఖ్య పెంచుకుని.. మెరుగైన సేవలు అందేలా చూడాలని తెలిపారు. ఎలాంటి లోటుపాట్లు తలెత్తకుండా ప్రతిఒక్కరినీ అప్రమత్తం చేయాలని కోరారు.

## చికెన్ షాప్ యజమాని అభిమానం

పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్...ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించడం పట్ల తన అభిమానాన్ని చాటుకున్నాడు. పెనుబల్లి మండలం పాత కారాయ గూడెం గ్రామంలో ఓ చికెన్ షాప్ యజమాని కాంగ్రెస్ పార్టీ నుండి డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ సత్తుపల్లి నియోజకవర్గం ఎమ్మెల్యేగా గెలుపొందడంతో ఆనందంతో రూ. 120 చికెన్ ని అందిస్తున్నట్లు ప్రకటించి విక్రయించి కాంగ్రెస్ పార్టీ, ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి పై అభిమానాన్ని చాటుకున్నాడు. తక్కువ ధరకే చికెన్ విక్రయిస్తున్నారని తెలియడంతో మండలంలోని వివిధ గ్రామాల నుండి చికెన్ ప్రియులు క్యూ కట్టారు.



## మీచాంగ్ తుఫాన్ పట్ల అప్రమత్తంగా ఉండాలి: చావా శివరామకృష్ణ

**తిరుమలాయపాలెం సూర్య మేజర్ న్యూస్:**



మిచాంగ్ తుఫాన్ ప్రభావంతో తిరుమలాయపాలెం మండల వ్యాప్తంగా ఎడతెరపి లేకుండా వర్షాలు కురుస్తుండడంతో ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని కాంగ్రెస్ జిల్లా నాయకులు చావా శివరామకృష్ణ మంగళవారం ఓ ప్రకటనలో కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు,కూలీలు, ప్రయాణికులు భద్రతా చర్యలు పాటించాలని సూచించారు.విద్యార్థులు సెలవు దినాల్లో చెరువుల వైపు వెళ్లకుండా తల్లిదండ్రులు చూడాలని తెలిపారు.వ్యవసాయ మోటార్లు,విద్యుత్ స్థంబాల వద్ద రైతులు,ప్రజలు తగిన జాగ్రత్తలు పాటించాలన్నారు.

## కృత్రిమపాదాల ఏర్పాటును సద్వినియోగం చేసుకోవాలి

**సింగరేణి సూర్య మేజర్ న్యూస్**

సింగరేణి(కారేపల్లి డిసెంబర్ 5)ప్రమాదావశాత్తు కాళ్లు కోల్పోయిన వారికి పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఖమ్మం రోటరీ క్లబ్ వారు ఉచితంగా కృత్రిమ పాదాలు అమర్చనున్నట్లు కారేపల్లి ఎస్సై పుష్పాల రామారావు తెలిపారు. మంగళవారం కారేపల్లిలో ఎస్సై విలేకరులతో మాట్లాడుతూ కృతిమ కాళ్ల ఏర్పాటుకు సంబంధించి 6వ తేదిన ఖమ్మం మున్సిపాల్టీ ఆఫీస్ కోడ్, గట్టయ్య సెంటర్‌లోని రోటరీ క్లబ్ ఆఫీస్‌లో కొలతలు తీసుకోవటానికి ఏర్పాటు చేశారన్నారు. ఈ అవకాశాన్ని కృత్రిమ పాదాలు కావల్సిన క్షతగాత్రులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.గతంలో కారేపల్లి మండలంలో కొందరి కృత్రిమ కాళ్లను పోలీస్ శాఖ ఆధ్వర్యంలో స్వచ్ఛంధ సంస్థ సహకారంతో ఏర్పాటు చేయించటం జరిగిందని తెలిపారు.



## మానవ అవయవ దానం .. అత్యున్నతమైన దానం...

**మానవత్వంతో అమరత్వం- మరణానంతర జీవం-తెలంగాణ నేత్ర శరీర అవయవదాతల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ పరికిపండ్ల అశోక్..**




**సింగరేణి సూర్య మేజర్ న్యూస్**

సింగరేణి(కారేపల్లి డిసెంబర్ 5) సింగరేణి మండలంలోని కొత్త కమలాపురం గ్రామంలో డాక్టర్ పరికిపండ్ల అశోక్ మాట్లాడుతూ.. అన్ని దానాల్లోకెల్లా మానవ అవయవ దానం అత్యున్నతమైన దని,మానవ జన్మకు మహా అవకాశమని,నేత్ర దానం తో అంధుల్లో వెలుగులు, అవయవదానంతో ఆరిపోయే ప్రాణాలకు ఆయుష్షును, దేహ దానంతో భావి వైద్యుల పరిశోధనలకు ఉపయోగ పడవచ్చునని,ప్రతి ఒక్కరూ అవయవదానానికి ముందుకు రావాలనీ తెలంగాణ నేత్ర శరీర అవయవదాతల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మరియు జాతీయ అవార్డు గ్రహీత డాక్టర్ పరికిపండ్ల అశోక్ పిలుపునిచ్చారు.మంగళ వారం నాడు సింగరేణి మండలం కొత్త కమలాపురం గ్రామంలో మచ్చ రామయ్య ఆధ్వర్యంలో జరిగిన అవయవ దాన అవగాహన కార్యక్రమంలో డా:అశోక్ ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ చనిపోయిన తర్వాత అవయవాలను కాల్చడం ద్వారా బూడిద పాలు, మట్టిలో పాతడం ద్వారా మట్టిపాలు చేయకుండా అవయవ దానం చేసి చిరంజీవులుగా మిగిలి పోవాలని తెలిపారు. భారతదేశంలో 12 లక్షల మంది అంధులు ఇంతవరకు ప్రపంచాన్ని చూడలేక,నేత్ర దాతల కోసం ఎదురు చూస్తున్నారని ఆవేదన వెలిబుచ్చారు. ఈ కార్యక్రమంలో సంఘం రాష్ట్ర సలహాదారులు డాక్టర్ ఆడెపు రాజేంద్రప్రసాద్,చాగంటి కిషన్ వడ్డే హనుమంత రాములు,కొచ్చర్ల వినీత్, ఆవుల వీరయ్య,పృథ్వీరాజ్,శేఖర్ లతోపాటు ఆరోగ్య మిత్ర స్వచ్ఛంద సంస్థ ప్రతినిధి రాము తదితరులు పాల్గొన్నారు. అనంతరం పాల్గొన్న వారిచే అవయవ దానం చేస్తామని ప్రమాణం చేయించారు.

## మృతుడి నేత్రాలను దానం చేసిన కుటుంబం

**సింగరేణి సూర్య మేజర్ న్యూస్**



సింగరేణి(కారేపల్లి డిసెంబర్ 5)మండలం బీసీ కాలనీకి చెందిన రావుల రాఘవులు నేత్రాలను ఆ కుటుంబం దానం చేసింది.రావుల రాఘవులు కిడ్నీ సంబంధింత వ్యాధితో సోమవారం మృతి చెందాడు. రాఘవులు నేత్రాలను దానం చేయటానికి భార్య రావుల రమాదేవి కుటుంబ సభ్యులు ముందుకురావటంతో ఖమ్మం నేత్ర నిధి వారి నేత్రాలను సేకరించారు.మృతుడి నేత్రాలను దానం చేసిన కుటుంబ సభ్యులను వైద్యులు అభినందించారు. రాఘవులు మృతి చెందిన ఆతని కండ్లలోని జీవంతో మరో ఇద్దరి అందకారాన్ని పారద్రోలాడని ప్రశంసించారు.

## టీఎన్జీఓ యూనియన్ కార్యాలయం పై దాడికి నిరసనగా

# పెద్ద ఎత్తున  ఉద్యోగుల నల్లబ్యాడ్జీ తో నిరసన

**జిల్లా అధ్యక్షులు అఫ్జల్ హసన్ కు సంపూర్ణ మద్దతు తెలిపిన అన్ని శాఖల ఉద్యోగులు**









**ఖమ్మం, సూర్య బ్యూరో**

టీఎన్జీఓ కార్యాలయంపై మూకుమ్మడి దాడి, ప్లెక్సీల చించివేత మరియు యూనియన్ అధ్యక్షులు అఫ్జల్ హసన్,తాలూకా,యూనిట్ అధ్యక్ష,కార్యదర్శులపై దాడికి యత్నించడాన్ని టీఎన్జీఓ తీవ్రంగా ఖండిస్తూ మంగళవారం ఆయా శాఖలోని టిఎన్జీఓ సంఘం ఉద్యోగులు విధుల్లో నల్లబ్యాడ్జీలతో నిరసన తెలియజేశారు.ఐడిఓసి,లోని ఉద్యోగులు పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమంలో పాల్గొన్నారు. అలాగే జిల్లాలోని అన్ని తాలూకా,యూనిట్ ల అధ్యక్ష, కార్యదర్శులు మరియు పలు ఫోరమ్ లు ఇరిగేషన్, ఐసీడీఎస్, డిఈఓ,ఎంప్లాయిమెంట్ ,మున్సిపల్ కార్పొరేషన్, హాస్టల్ వెల్ఫేర్.అగ్రికల్చర్ ,వెటర్నరీ ,ఏఈవోస్,కో ఆపరేటివ్ ,కమర్షియల్ టాక్స్ లైబ్రరీ ,ల్యాండ్ సర్వే, విద్యాశాఖ, రెవెన్యూ, ఆరోగ్య శాఖ,డిఎంఅండ్ హెచ్ ఓ శాఖ,అగ్రికల్చర్ మార్కెటింగ్ శాఖలతో పాటుగా గెజిటెడ్ ,రెవెన్యూ ,పంచాయతీరాజ్ ,పీ ఆర్ టీ యూ ,డ్రైవర్స్ ,నాలుగోతరగతి ఉద్యోగుల సంఘాలతోపాటు అన్ని శాఖల్లోని ఉద్యోగులు నల్లబ్యాడ్జీలు ధరించి డ్యూటీలకు హాజరయ్యి నిరసన తెలిపారు. అంతేకాకుండా యూనియన్ బలోపేతానికి కృషి చేస్తూ, ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్న టిఎన్జీఓ జిల్లా అధ్యక్షులు అఫ్జల్ హసన్,కార్యదర్శి ఆర్.వి.ఎస్. సాగర్ లకు తమ సంపూర్ణ మద్దతు ఉంటోందని స్పష్టం చేశారు. అలాగే కేంద్ర సంఘం పిలుపు మేరకు మంగళవారం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు అఫ్జల్ హసన్,సాగర్,పలు జిల్లాల అధ్యక్ష, కార్యదర్శులు,రాష్ట్ర ఉపాధ్యక్షులు నందగిరి శ్రీను,కార్యదర్శి జీ.ఎస్ ప్రసాద్,సవర్జన్ పాల్,వై శ్రీనివాస్రావు,పాషా,సుధాకర్ లు కలిసి సోమవారం జరిగిన దాడికి సంబంధించిన వివరాలు తెలిపినారు.

# నిండా మునిగిన అన్నదాత

**రైతన్నను నీట ముంచిన మిచౌంగ్ తుఫాన్**
**నేల రాలిన వరి, మిర్చి పంటలు**
**వరి, మిర్చి పంటలు అపార నష్టం**
**ఆందోళనలో అన్నదాతలు**
**ప్రభుత్వాలు ఆదుకోవాలన్న రైతులు**





**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్...**

మిచౌంగ్ తుఫాన్ పెనుబల్లి మండలంపై తీవ్ర ప్రభావం చూపింది. పెనుబల్లి మండలం లో వర్షాలు దంచి కొడుతున్నాయి. పెనుబల్లి మండల అన్న దాతలకు తుఫాన్ విషాదం మిగిల్చింది. పెనుబల్లి మండలంలో తుఫాన్ ప్రభావంతో కురుస్తున్న వర్షాలకు పలు గ్రామాలలో వరి, మిర్చి పంటలు నీట మునిగి నెలరాలడంతో అపార నష్టం వాటిల్లి రైతున్న కుదేలయ్యాడు. పెనుబల్లి మండలంలో వేల హెక్టార్లలో వరి, మిర్చి, పత్తి, కూరగాయ పంటలను సాగు చేశారు. ఈ వ్యవసాయ సీజన్లో సకాలంలో వర్షాలు కురవక నీటి ఎద్దడికి కొంతమేర పంట ఎండిపోయి కుదిలైన రైతన్నకు బోర్లు, చెరువుల కింద, మోటారుల సాయంతో పండిన పంట కోతకొచ్చి చేతికందే సమయంలో మూలిగే నక్కపై తాటికాయ పడ్డట్టు మిచౌంగ్ తుఫాను రైతన్న పాలిట శాపంలా మారింది. చేతికి అందిన పంట రెండు రోజులగా కురుస్తున్న వర్షాలకు నీటి పాలు అవడంతో చేతికి అందిన పంట దెబ్బ తిన్నదని రైతులు లబోదిబో మంటున్నారు. కొన్ని ప్రాంతాల్లో కోసిన పంటను ఐకెపి కేంద్రాల విక్రయించేందుకు కల్లాల్లో ఆర పట్టిన ధాన్యం భారీ వర్షాలకు దడిచి ముద్ద అవడంతో తడిచిన ధాన్యానికి గిట్టుబాటు ధర రాదేమోనని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అలాగే లక్షల పెట్టుబడితో మిర్చి పంటను వేసిన రైతులు తుఫాను కన్నీళ్లు మిగిల్చిందని మిర్చి పంట వర్షాలకు నేల రాలి అపార నష్టం వాటిల్లిందని మిర్చి రైతులు వాపోతున్నారు. వేసిన పంట కనీసం పెట్టిన పెట్టుబడైన వస్తుందో రాదో అని రైతులు ఆందోళన చెందుతున్నారు. కొత్తగా ఏర్పడుతున్న ప్రభుత్వం రైతును ఆదుకుంటుందని తుఫాను ప్రభావంతో నష్టపోయిన రైతులకు అండగా నిలుస్తుందన్న ఆశతో ఎదురుచూస్తున్నారు.

# మిచౌంగ్ తుఫాన్ పట్ల అప్రమత్తంగా ఉండండి

**- దామిని యాప్ తో అర్ధగంట ముందే పిడుగు పాటును గుర్తించవచ్చు.**
**-జడ్పీ సీ.ఈ.ఓ ఆర్.డి.ఓ**



**సత్తుపల్లి సూర్య మేజర్ న్యూస్**

మీచౌంగ్ తుఫాన్ పట్ల అప్రమత్తంగా ఉండాలని ఆర్.డి.ఓ అశోక్ చక్రవర్తి, జడ్పీ సి.ఈ.ఓ అప్పారావులు ప్రజలకు సూచించారు. మంగళవారం తుఫాను ప్రబావిత ప్రాంతాలైన సత్తుపల్లి, పాకలగూడెం, బుగ్గపాడు ,చెరుకుపల్లి ,రుద్రాక్ష పల్లి, కిష్టారం ,యాతాల కుంట ప్రాంతాలలో ఖమ్మం జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు పర్యటించి ప్రజలను అప్రమత్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అవసరమైతే తప్ప ప్రజలు బయటకు రావద్దన్నారు.అనంతరం లో లెవల్ వాటర్ బ్రిడ్జిలు,పునరావాస కేంద్రాలను పరిశీలించారు. దామిని యాప్ డౌన్లోడ్ చేసుకోవడం వల్ల అర్ధగంట ముందే పిడుగు పడే ప్రభావం తెలుస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎం.డి.ఓ జయరాం ఆర్.ఐ లు నరేష్, జానీమియా తదితరులున్నారు.

## ముంచుకొస్తున్న మిచౌంగ్ తుఫాన్

**ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలి**

**చింతకాని ఎస్ఐ ఏ రాజేందర్**




**చింతకాని సూర్య మేజర్ న్యూస్:–** మిచౌంగ్ తుఫాన్ కారణంగా ఖమ్మం జిల్లాలో ఇప్పటికే ఉన్నత అధికారులు రెడ్ అలర్ట్ ను ప్రకటించారు. కావున చింతకాని మండలంలోని గ్రామీణ ప్రాంత ప్రజలు ఈ తుఫాన్ సృష్టించే బీభత్సం నుండి తమకు తాము రక్షించుకోవడంతో పాటు పోలీసు వారికి సహకరించాలి. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతంలో వ్యవసాయ కూలీలు, రైతులు పొలాలకు వెళ్లకుండా అప్రమత్తంగా ఉండాలి మండలంలో మునిహేరు పరివాహక ప్రాంతం ఉండటం వల్ల ప్రజలు.చేపల వేటకు వెళ్ళరాదు. శిథిలవ్యవస్థలో ఉన్న భవనాలు తుఫాన్ కారణంగా కూలే ప్రమాదం ఉంది కావున ఆ ప్రాంతంలో ఉన్న ప్రజలు అప్రమత్తంగా ఉండాలి. లోతట్టు, ముంపు ప్రాంతాల ప్రజలు ముందుగానే సురక్షిత ప్రాంతాలకు తరలి వెళ్ళవలెను. ఇప్పటికే ఖమ్మం జిల్లా కలెక్టర్ జిల్లాకు రెడ్ అలర్ట్ జారీ చేసినందున ప్రజలు అత్యవసర అయితే తప్ప ఇంట్లో నుంచి బయటికి రాకూడదని, జరగరాని ప్రమాదాలు ఏవైనా చోటు చేసుకోబోతున్నాయని తెలిసిన సందర్భాల్లో 100 కి డయల్ చేసి సహాయం పొందాలని చింతకాని ఎస్సై ఏ రాజేందర్ఒక ప్రకటనలో తెలియజేశారు.

## అకాల వర్షంతో జాగ్రత్త : మాజీ ఎం.ఎల్.ఏ సండ్ర

**సత్తుపల్లి సూర్య మేజర్ న్యూస్**



తూచాంగ్ తుపాన్ ప్రభావంతో మూడు రోజులుగా ఎడతెరిపి లేకుండా వర్షాలు కురుస్తున్నాయని, లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మాజీ శాసన సభ్యులు సండ్ర వెంకట వీరయ్య ప్రజలకు సూచించారు.మంగళవారం లోతట్టు ప్రాంతాల్లో వర్షపునీరు చేరితే వెంటనే అధికారులకు తెలపాలని, శిథిలావస్థకు చేరిన ఇండ్లల్లో ప్రజలు ఉండొద్దన్నారు.మరో రెండు రోజులు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉండడంతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కోరారు.అత్యవసరమైతేనే బయటికి రావాలని, గ్రామాల్లో పాత ఇండ్లల్లో ఉండవద్దని సూచించారు. విద్యుత్ స్తంభాల వద్దకు పిల్లలు, పెద్దలు వెల్లకుండా చూడాలని మంగళవారం ఒక ప్రకటన విడుదల చేశారు.

## అధైర్య పడకండి అండగా ఉంటాం

**ఎం.ఎల్.ఏ డా.రాగమయి**

**సత్తుపల్లి సూర్య మేజర్ న్యూస్**

తూచాంగ్ తుఫాన్ ఉదృతంగా ఉన్న నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు ఎం.ఎల్.ఏ డా.మట్టా రాగమయి.మంగళవారం ఆమె నియోజకవర్గంలో తుఫాను ప్రబావంపై ఓ ప్రకటన విడుదల చేశారు.పంట చేతికొస్తున్న సమయంలో అకాల వర్షం రైతన్నలను కోలుకోలేని దెబ్బ తీస్తుందని,రైతులకు అన్ని విధాలుగా అండగా ఉంటానని, అధికారులు అందుబాటులో ఉండాలని, నియోజవర్గ స్థాయి అధికారులు హెడ్ క్వార్టర్ ఉంటూ క్షేత్రస్థాయిలో తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. తుఫాన్ కారణంగా ఎక్కడైనా ఆస్తి,పంట నష్టం జరిగితే తక్షణమే సంబంధిత అధికారులకు సమాచారం ఇవ్వాలని కోరారు. తుఫానుకు సంబంధించిన రక్షణ చర్యలపై జిల్లా కలెక్టర్ తో మాట్లాడటం జరిగిందని, ప్రజలు అధైర్య పడవద్దని, అన్ని విధాల ప్రభుత్వం ఆదుకుంటుందని పేర్కొన్నారు. తుఫాన్ ప్రభావం తగ్గే వరకు ప్రజలు బయటకు రావద్దని కోరారు.



# ఎన్నికల హామీలను అర్హులందరికి అందిస్తాం

**– టీపీసీసీ సభ్యులు నాగా సీతారాములు**
**– కూనంనేని గెలుపులో భాగస్వాములైన అందరికి ధన్యవాదాలు**



కొత్తగూడెంటౌన్, సూర్య (మేజర్‌న్యూస్) – ప్రాణం ఉన్నంతవరకు కొత్తగూడెం ఎమ్మెల్యేగా కొనసాగుతా కొత్తగూడెం గడ్డ వనమా అడ్డా అంటు సినిమా డైలాగులు కొట్టిన అధికార పార్టీ ఎమ్మెల్యేను నియోజకవర్గం ప్రజలు 3వ స్థానానికి పరిమితం చేసి ప్రజలు తగిన బుద్ధి చెప్పారని టీపీసీసీ సభ్యులు నాగా సీతారాములు అన్నారు. కాంగ్రెస్ బలపరిచిన కూనంనేని గెలుపు కోసం పీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి, సీఎల్పి నేత మల్లు భట్టి విక్రమార్క, తెలంగాణ ప్రచార కమిటీ కో–కన్వీనర్ పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి ఆదేశాలతో ప్రచారంలో పాల్గొన్న, బూత్ స్థాయిలో కాంగ్రెస్ ఓట్లు వేరే వైపు చీలకుండా కృషి చేసిన ప్రతి కార్యకర్తను కడుపులో పెట్టుకొని చూసుకుంటానన్నారు. ప్రజలకు ఆసరాగా నిలుస్తానని, కొత్తగూడెం చరిత్రలో కనీవిని ఎరుగని భారీ మెజార్టీతో కూనంనేని సాంబశివరావును గెలిపించిన కొత్తగూడెం నియోజకవర్గ ప్రజలకు అండగా నిలుస్తామన్నారు. ప్రజల ఆలోచనలు ఆకాంక్షలకు అనుగుణంగా, పార్టీలకు అతీతంగా అర్హులైన వారికి సంక్షేమ పథకాలు అందించేలా కాంగ్రెస్ పార్టీ పాలన ఉంటుందని పీసీసీ చీఫ్ రేవంత్‌రెడ్డి చెప్పిన ప్రకారం ప్రజల ఆకాంక్ష మేరకు పరిపాలన విధానాన్ని ప్రజలకు అందిస్తామన్నారు. గత పాలకులు నియోజకవర్గంలో ఎన్ని అక్రమాలు, దుర్మార్గాలు చేశారో ప్రజలు తెలుసుకున్నారని, కాంగ్రెస్ కార్యకర్తలు ఎంతో శ్రమించి సిపిఐ అభ్యర్థి గెలుపుకై కష్టపడ్డారన్నారు. నియోజకవర్గ ప్రజల భవిష్యత్ బాగుండాలనే తపనతో గ్రామాల్లో ప్రచారం చేస్తున్న కార్యకర్తలను ఎన్ని ప్రలోభాలకు గురి చేసిన తనతో పాటే నడిచారని వారందరికీ భవిష్యత్తులో ఎలాంటి ఇబ్బంది వచ్చిన తాను, కాంగ్రెస్ పార్టీ అధిష్టానం కొండంత అండగా ఉంటుందని నాగా సీతారాములు భరోసా ఇచ్చారు. కాంగ్రెస్ పార్టీకి ఎవరు పనిచేశారు ఎవరు పనిచేయలేదో అంతా తెలుసని పార్టీ ఆదేశాలను పక్కన పెట్టి సొంత లాభం కోసం తమ దారి తాము చూసుకున్న కొందరు రాష్ట్ర వ్యాప్తంగా కాంగ్రెస్ ప్రభంజనం చూసి మళ్ళీ కాంగ్రెస్ పార్టీ గెలుపును తమ కృషి అంటు చెప్పుకోవడం హాస్యాస్పదమన్నారు. అధిష్టానం ఆదేశాలను పాటించకుండ ఎన్నికల వేళ పార్టీలు మారుతూ మళ్ళీ ఎన్నికల తర్వాత పార్టీలో చేరే వారికి రాబోయే రోజుల్లో సరైన సమాధానం ఇవ్వడం ఖాయమన్నారు.

# వర్షాల కారణరా క్షేత్రస్థాయిలో అధికారలు అందుబాటులో ఉండాలి

**– రైతులు ధాన్యపు రాసులు తడవకుండా భద్రపరచుకోవాలి**
**– జిల్లా అదనపు కలెక్టర్ పి.రాంబాబు**






భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో, సూర్య (మేజర్‌న్యూస్) – మిచాంగ్ తుఫాను దృష్ట్యా రాగల రెండు రోజులు జిల్లాలో భారీ నుండి అతి భారి వర్షాలు కురిసే అవకాశం ఉన్న నేపథ్యంలో క్షేత్రస్థాయిలో అధికారులు అందుబాటులో ఉండాలని అదనపు కలెక్టర్ పి.రాంబాబు తెలిపారు. తుఫాన్ ప్రభావం వల్ల చేపట్టాల్సిన చర్యలపై వ్యవసాయ, మార్కెట్, పౌర సరఫరాశాఖ తదితర శాఖల అధికారులతో మంగళవారం ఐడిఓసిలో తన చాంబర్ లో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో వున్నటువంటి సమస్త రైతులకు పలు సలహాలు సూచనలు అందచేశారు. రైతులు వరి కోత విషయంలో వ్యవసాయ, వాతావరణ పరిస్థితులను గమనిస్తూ, వీలైనంత వరకు వరి కోతలు తాత్కలికంగా వాయిదా వేసుకోవాలని చెప్పారు. కోత తదుపరి ధాన్యపురాసులు తడవకుండా టార్పలిన్ పట్టాలతో కాని, గోనే, యూరియా సంచుల పట్టాలతో తడవ కుండా కప్పి భద్రపరుచు కోవాలన్నారు. వర్ష సూచన ఉన్నందున ఎటువంటి పరిస్థితులలో కూడ నీరు నిల్వకుండా జాగ్రత్త తీసుకోవడం, అవసరం ఉన్న చోట నీరు నిల్వలేకుండా వెళ్లేందుకు పాయలు తీసి నీటిని బయటకు పంపు వంటి కార్యక్రమాలు చేపట్టాలని చెప్పారు. ఎటువంటి పురుగు మందులు గాని, ఎరువులు వేసుకోవడం గాని వేరే ఇతర యాజమాన్య పద్ధతులు తాత్కలికంగా వాయిదా వేసుకోవడం మంచిదని చెప్పారు. ఉరుములు, మెరుపులతో కూడిన వర్ష సూచిన ఉన్నందున రైతులు పశువులను షెడ్ క్రింద వుంచడం, వ్యవసాయ క్షేత్రాలలో వున్నటు వంటి వ్యవసాయ పరికరాలను భద్ర పరచుకోవడం, వర్షం కురుస్తున్న సమయంలో మొబైల్ ఫోన్ వాడకం చేయకూడదని చెప్పారు. తడిసిన కరెంట్ స్తంభాలు, వైర్లను ముట్టు కోవడం వంటివి చేయరాదని సూచించారు. ఈ సమావేశంలో జిల్లా వ్యవసాయ అధికారి అభిమన్యుడు, ఎడిఏలు రవికుమార్, లాల్‌చంద్, జిల్లా పౌర సరఫరాల అధికారి రుక్మిణి, డిఎం త్రినాథ్ బాబు, మార్కెటింగ్ అధికారి అలీమ్, తదితరులు పాల్గొన్నారు.

# టీబీజీకేఎస్ సింగరేణి ఎన్నికలకు సిద్ధం

**– గుర్తింపు సంఘం ఇల్లందు ఏరియా ఉపాధ్యక్షులు సుదర్శనం రంగనాథ్.**



ఇల్లందు టౌన్, సూర్య( మేజర్ న్యూస్ )– డిసెంబర్ 27న రాష్ట్ర వ్యాప్తంగా ఆరు జిల్లాలో విస్తరించి ఉన్నసింగరేణి గుర్తింపు సంఘం ఎన్నికలకు టీబీజీకేఎస్ సిద్ధంగా ఉందని టీబీజీకేఎస్ ఇల్లందు ఏరియా గుర్తింపు సంఘం వైస్ ప్రసిడెంట్ సుదర్శనం రంగనాథ్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్మికులకు కెసిఆర్ ముఖ్యమంత్రిగా కార్మికులకు అనేక హక్కులు కల్పించారని, ముఖ్యంగా డిపెండెంట్లకు ఉద్యోగ అవకాశం కల్పించి కార్మికుల పక్షపాతి గా నిలిచారని అన్నారు. ఉచిత విద్యుత్, ఉచిత ఏసీ,తెలంగాణ ఇంక్రిమెంట్, 61 సంవత్సరాలకు పదవీ విరమణ వయసు పెంచి ఒక్కొక్కరికి సుమారుగా 12 లక్షల ఆర్థిక వెసులుబాటు కల్పించారని, పెన్షన్ తీసుకుంటూ ఉద్యోగం చేస్తున్నది కేవలం సింగరేణి కార్మికులు మాత్రమేనని తెలిపారు. ముఖ్యంగా మహిళలకు ఉద్యోగ అవకాశం కల్పించింది తెలంగాణ ప్రభుత్వమేనని ఇవన్నీ కార్మికుల గుండెల్లో నిలిచిపోయాయని, రాష్ట్ర వ్యాప్తంగా 39 వేల 748 కార్మిక ఓటర్లుఉన్నారని,వీరంతా రాబోయే ఎన్నికలలో మావెంటే ఉంటారని తప్పకుండా గెలుస్తామని రంగనాథ్ ఆశాభావం వ్యక్తం చేశారు.

## పంట నష్టంపై సమగ్ర సర్వే చేపట్టాలి



**– సిపిఐ జిల్లా కార్యదర్శి సాబీర్ పాషా**

కొత్తగూడెం, సూర్య (మేజర్‌న్యూస్) – జిల్లాలో రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలకు దెబ్బతిన్న పంటలపై సమగ్ర సర్వే నిర్వహించి జరిగిన నష్టంపై ప్రభుత్వానికి నివేదిక అందించాలని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె.సాబీర్‌పాషా జిల్లా కలెక్టరును కోరారు. మంగళవారం కలెక్టర్ ఛాంబర్లో ఆమెను కలిసి వినతిపత్రాన్ని అందించి సమస్యను వివరించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలకు పత్తి, వరి, మొక్కజొన్న పంటలు పూర్తిగా దెబ్బతిని రైతులు నష్టపోయారన్నారు. మరో రెండు రోజులు వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ హెచ్చరించడంతో రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారన్నారు. అప్పులు చేసి పంటలు సాగు చేసిన గిరిజన, గిరిజనేతర పేద రైతులు గుండె నిబ్బరం కోల్పోయే పరిస్థితులు నెలకొన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణమే సంబంధిత శాఖలకు ఆదేశాలు జారీ చేసి జరిగిన నష్టంపై సర్వే చేపట్టి తగు నివేదికని ప్రభుత్వానికి అందించడం ద్వారా నష్టపోయిన రైతులకు పరిహారం అందేలా చొరవ తీసుకోవాలని కలెక్టరును కోరినట్లు సాబీర్‌పాషా తెలిపారు.

## ఓటు వేసిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు

**– బీఎస్పీ అభ్యర్థి బాదావత్ ప్రతాప్.**



ఇల్లందు టౌన్, సూర్య(మేజర్ న్యూస్) – ఒక్క రూపాయి ఆశించకుండా చుక్కమందు అడగకుండ బహుజన సమాజ్ పార్టీకి 1159 ఓట్లు వేసిన ఓటర్ మహాశయ్యులకు ఇల్లందు నియోజకవర్గ బీఎస్పీ అభ్యర్థి బాధావత్ ప్రతాప్ ధన్యవాదాలు తెలిపారు. నాతో పాటు నిలబడిన అనేక సంవత్సరాల పాటు ఇల్లందు నియోజకవర్గంలో పనిచేసిన పార్టీల కంటే స్వతంత్ర అభ్యర్థుల కంటే ఏనుగు గుర్తును బాదావత్ ప్రతాప్ ను గుర్తించి నియోజకవర్గ ప్రజలు ఓటు వేసినందుకు ఇల్లందు నియోజకవర్గ ప్రజలకు తాను రుణపడి ఉంటాను అని బాదావత్ ప్రతాప్ అన్నారు. ఎంతో శ్రమపడి, అహర్నిశలు కష్టపడి వారి వ్యక్తిగత పనులు మానుకొని పార్టీ కోసం పనిచేసి, బిఎస్పి పార్టీ, ఏనుగు గుర్తును పరిచయం చేసి, ఓట్లు వేయించిన కార్యకర్తలకు, నాయకులకు, శ్రేయోభిలాషులకు ధన్యవాదాలను తెలియజేశారు. సమస్యల నివారణ కోసం, పరిష్కారం కోసం తన దగ్గరికి వచ్చిన వారి సమస్యల కోసం కోట్లాడుతాను. మీతో కలిసి నడుస్తాను. మీ బిడ్డగా మీతో తోడుగా ఉంటాను అని ఆయన సందర్భంగా పేర్కొన్నారు.

## కోరం గెలుపు... ఇల్లందు నియోజక వర్గానికే మలుపు

ఇల్లందు, సూర్య (మేజర్ న్యూస్)–ఇల్లందు నియోజకవర్గాన్ని ప్రగతి పథంలో నడిపించే సత్తా ఉన్న కోరం కనకయ్య గెలుపు అభివృద్ధికే మలుపని కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎండి కాజా పాషా అన్నారు. హ్యాట్రిక్ మెజార్టీ సాధించిన కోరం కనకయ్యకు ఆయన ఈ సందర్భంగా శు భాకాంక్షలు తెలియజేశారు. ముఖ్యంగా నియోజకవర్గంలో పేరుకుపోయిన అనేక సమస్యలకు కాంగ్రెస్ ప్రభుత్వంలో పరిష్కారం లభిస్తుందన్న ఆశాభావాన్ని కాజా వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డిని నియమించినట్లయితే తెలంగాణ రాష్ట్రం ప్రగతి పథంలో నడుస్తుందని, ఇప్పటివరకు కొనసాగిన టిఆర్ఎస్ ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలకు విసిగిపోయిన తెలంగాణ ప్రజల తీర్పు హేయమైనదని అన్నారు.

